జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

నిజామాబాద్ శనివారం 31 అక్టోబర్ 2026 సంపుటి : 16 సంచిక : 207 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

ఒకరికి లాభాలు.. మరొకరికి ఎదురుచూపులు

కామారెడ్డి : 'పంట పండితే లాభాలు.. పండకపోతే నష్టాలు' అనే రోజులు పోయి 'ప్రాంతం మారితే ధర మారుతుందనే' విచిత్రమైన పరిస్థితి కామారెడ్డి జిల్లా రైతాంగాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. బాన్సువాడ చుట్టుపక్కల ప్రాంతాల్లో సన్నరకం ధాన్యం కొందరు రైతులకు సిరులు కురిపిస్తుంటే.. కామారెడ్డి చుట్టుపక్కల మండలాల్లో మాత్రం ఆదరణ కరవుతోంది. జిల్లాలో ప్రాంతాలను బట్టి ధరల్లో వస్తున్న వ్యత్యాసం అన్నదాతలను గందరగోళానికి గురి చేస్తోంది.

అక్కడ సిరుల పంట

బాన్సువాడ, వర్ని, బీర్కూర్, బోధన్ తదితర ప్రాంతాల్లో పండిన సన్నరకం వరి ధాన్యానికి మార్కెట్‌లో విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. మహారాష్ట్ర, కర్ణాటక నుంచి వస్తున్న దళారులు, వ్యాపారులు ఈ ప్రాంతాల్లో నేరుగా రంగంలోకి దిగుతున్నారు. పోటీపడి పచ్చిధాన్యం కొనుగోలు చేస్తుండటంతో క్వింటాలు సన్నరకం ధాన్యం ధర రూ. 3,500కిపైగా పలికింది. స్థానిక రైస్‌మిల్లర్లు సైతం కొనుగోలు చేయడంతో రైతులకు ప్రభుత్వ మద్దతు ధర కంటే సుమారు రూ. 1,000 నుంచి 1,200 అదనపు ఆదాయం వచ్చింది. పక్క రాష్ట్రాల్లో ఎల్‌నినో పరిస్థితులు, ఇతర ప్రాంతాల కంటే ముందే ధాన్యం చేతికందడం వంటివి అక్కడి రైతులకు లాభం చేకూర్చాయి.

మద్దతు ధరనే దిక్కు

కామారెడ్డి చుట్టుపక్కల మండలాలైన తాడ్వాయి, రామారెడ్డి తదితర ప్రాంతాల్లో వరి ధాన్యం కొనుగోళ్ల పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ఇతర రాష్ట్రాల వ్యాపారులు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదు. దీంతో రైతులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలే దిక్కవుతున్నాయి. ప్రభుత్వ మద్దతు ధర మాత్రమే లభిస్తోంది. దీనికి తోడు ధాన్యాన్ని ఆరబోయడం, తాలు లేకుండా చేయడానికి కల్లాల్లో తీవ్రంగా శ్రమిస్తున్నారు. తుపాను ప్రభావం సైతం ఇక్కడి రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.

చక్రం తిప్పుతున్న మిల్లర్లు, వ్యాపారులు

కామారెడ్డి చుట్టుపక్కల ప్రాంతాలకు ఇతర రాష్ట్ర వ్యాపారులు రాకపోవడానికి వెనుక స్థానిక మిల్లర్లు, ధాన్యం వ్యాపారుల హస్తం ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మిల్లర్లు, వ్యాపారులు సిండికేట్‌గా మారి ప్రైవేటు వ్యక్తులు ధాన్యం కొనుగోలు చేయకుండా అడ్డుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ బయటి వ్యక్తులు వస్తే స్థానిక మార్కెట్ గుత్తాధిపత్యానికి గండిపడుతుందని ఈ అడ్డంకులు సృష్టిస్తున్నారనే చర్చ ఆయా మండలాల్లో జోరుగా సాగుతోంది.

ఎల్‌నినో ప్రభావం ధరలపై ప్రత్యేక సమీక్ష

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు సరుకుల నిల్వలు అందుబాటులో ఉండాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నిత్యావసర సరుకుల లభ్యత, పప్పుధాన్యాల నిల్వలు, మార్కెట్ ధరలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులు, వ్యాపారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో నిత్యావసర సరుకుల సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రజలకు నిత్యావసర సరుకులు నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మార్కెట్‌లో సరుకుల డిమాండ్‌కు అనుగుణంగా వ్యాపారులు కనీసం 30 నుంచి 45 రోజుల పాటు సరిపడా నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. నిత్యావసర సరుకుల ధరలను కృత్రిమంగా పెంచడం, అక్రమంగా నిల్వ చేయడం, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడటం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సిరికొండ పోలీస్ స్టేషన్‌లో పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం -- పోలీస్ వ్యవస్థపై ప్రత్యక్ష అవగాహన

సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండల కేంద్రంలోని విద్యార్థుల్లో పోలీస్ శాఖ పనితీరు, విధులు, బాధ్యతలు, చట్టాలు మరియు పౌరుల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంపొందించడంతో పాటు, చిన్ననాటి నుంచే చట్టాల పట్ల గౌరవం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను అలవర్చాలనే ముఖ్య ఉద్దేశంతో సిరికొండ పోలీస్ స్టేషన్‌లో పాఠశాల విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ధర్పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామన్ మరియు సిరికొండ ఎస్ఐ రామకృష్ణ హాజరై విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరు, పోలీసుల విధులు, బాధ్యతలు మరియు ప్రజల రక్షణ కోసం చేపట్టే వివిధ చర్యల గురించి వివరించారు.

రైతుల ఖాతాల్లోకి పీఎం కిసాన్ నిధులు

భైరాపూర్ రైతు వేదికలో కార్యక్రమాన్ని వీక్షించిన బీజేపీ నాయకులు

బీర్కూరు, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో నిర్వహించిన పీఎం కిసాన్ ఉత్సవ్ దివస్ కార్యక్రమంలో భాగంగా 24వ విడత కింద దేశవ్యాప్తంగా 9.34 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ. 18,680 కోట్ల నిధులను నేరుగా జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని బీర్కూరు మండలంలోని భైరాపూర్ రైతు వేదికలో వ్యవసాయ అధికారి రాజేష్‌తో కలిసి బీజేపీ నాయకులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు నాగేళ్ల సాయికిరణ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు.

రైతుల ఖాతాల్లోకి పీఎం కిసాన్ నిధులు

ఖైరాపూర్ రైతు వేదికలో కార్యక్రమాన్ని వీక్షించిన బీజేపీ నాయకులు

బీర్కూరు, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో నిర్వహించిన పీఎం కిసాన్ ఉత్సవ్ దివస్ కార్యక్రమంలో భాగంగా 24వ విడత కింద దేశవ్యాప్తంగా 9.34 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.18,680 కోట్ల నిధులను నేరుగా జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని బీర్కూరు మండలంలోని ఖైరాపూర్ రైతు వేదికలో వ్యవసాయ అధికారి రాజేష్‌తో కలిసి బీజేపీ నాయకులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు నాగేళ్ల సాయికిరణ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో పంటలు దెబ్బతిని ఇబ్బందులు పడుతున్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేయకపోవడం విచారకరమన్నారు. రైతులకు న్యాయం చేయకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి మల్లెల యోగేష్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కొమ్మినేని రాజేష్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి సాయిబాబా, లక్కపల్లి, పొంచు గోండ, హనుమాన్లు, పండరి, ప్రవీణ్, నాగేష్, బసోల్ల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావం ధరలపై ప్రత్యేక సమీక్ష

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు సరుకుల నిల్వలు అందుబాటులో ఉండాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నిత్యావసర సరుకుల లభ్యత, పప్పుధాన్యాల నిల్వలు, మార్కెట్ ధరలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులు, వ్యాపారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో నిత్యావసర సరుకుల సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రజలకు నిత్యావసర సరుకులు నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మార్కెట్‌లో సరుకుల డిమాండ్‌కు అనుగుణంగా వ్యాపారులు కనీసం 30 నుంచి 45 రోజుల పాటు సరిపడా నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. నిత్యావసర సరుకుల ధరలను కృత్రిమంగా పెంచడం, అక్రమంగా నిల్వ చేయడం, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడటం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో నిత్యావసర సరుకుల లభ్యత, ధరలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, మార్కెట్లలో తనిఖీలు నిర్వహిస్తూ సరుకుల నిల్వల వివరాలు, నిల్వల రిజిస్టర్లు, కొనుగోలు, విక్రయ బిల్లులను పరిశీలిం చాలని సూచించారు. సరుకుల కొరత ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని తెలిపారు. ప్రజలు నిత్యావసర సరుకుల విషయంలో ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, అనవసరంగా అధిక మొత్తంలో సరుకులు కొనుగోలు చేయవద్దని కలెక్టర్ సూచించారు. మార్కెట్‌లో సరుకుల సరఫరా, ధరల నియంత్రణకు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, స్థానిక వ్యాపార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మండల సమీక్ష సమావేశంలో విద్యుత్ అధికారులపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం!

ప్రజలకు, రైతులకు ఎల్‌నినో ప్రభావంపై అవగాహన కల్పించాలి
విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి..
రైతులకు ఆరుతడి పంటల సాగుపై సూచనలు
దోమకొండ--కరీంనగర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ ఆమోదం

కామారెడ్డి రూరల్, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మండల స్థాయి సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి జి. శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో హెప్సీబా రాణి సమక్షంలో జరిగిన ఈ సమావేశానికి మండలంలోని తాసిల్దార్ హేమ బిందు ఎంపీ ఓ త్రివేద్ ఏపీఓ అన్నపూర్ణ వివిధ శాఖల అధికారులు సర్పంచులు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనులు, రైతుల సంక్షేమం, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించాలి ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం కారణంగా ఏర్పడే వాతావరణ పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులపై ప్రజలకు, ముఖ్యంగా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులు సూచించారు. వ్యవసాయ రంగంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకునేలా గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యుత్ అధికారుల తీరుపై సర్పంచుల ఆగ్రహం సమావేశంలో విద్యుత్ శాఖ పనితీరుపై ప్రజాప్రతినిధులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు ప్రజాప్రతినిధులు ఫోన్ చేసినా ఏఈ స్పందించడం లేదని, గ్రామాల్లో విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు గ్రామాల్లో విద్యుత్ న్యూస్ లైన్లు దెబ్బతిన్నప్పటికీ మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ప్రజాప్రతినిధుల ఫోన్ కాల్స్‌కు అధికారులు స్పందించాలని, విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఆరుతడి పంటల సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలి ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని వ్యవసాయ అధికారి (ఏఓ) సూచించారు. పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని, రైతులకు వ్యవసాయ శాఖ తరఫున అవసరమైన సూచనలు, సలహాలు అందించాలని తెలిపారు. దోమకొండ--కరీంనగర్ వరకు డబుల్ రోడ్డుకు ఆమోదం ఆర్అండ్‌బీ శాఖ అధికారి మాట్లాడుతూ కేసన్‌పల్లి, దోమకొండ మీదుగా కరీంనగర్ వరకు కొత్త డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నుంచి ఆమోదం లభించిందని వెల్లడించారు. అంతేకాకుండా మండలంలోని వివిధ ఆర్అండ్‌బీ రహదారులపై ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టేందుకు కూడా ఉత్తర్వులు వచ్చినట్లు తెలిపారు. దీంతో రహదారుల అభివృద్ధికి మార్గం సుగమమైందని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనులతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి విభజీ రామ్‌జీ పథకం పనులపై ఏపీఎం అవగాహన కల్పిస్తూ ప్రతి గ్రామంలో పథకం ద్వారా అందుబాటులోకి వచ్చే పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి వాటిని అమలు చేసేలా సర్పంచులు ప్రజలకు వివరించాలని కోరారు. ఐకేపీ ఏపీఎం మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు రూ.24 కోట్ల నిధులు విడుదలైనట్లు సమావేశంలో వెల్లడించారు. చేప పిల్లల పెంపకానికి ఇదే అనుకూల సమయం మత్స్యశాఖ అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం చెరువుల్లో కొత్త చేప పిల్లలను వదిలేందుకు అనుకూలమైన సమయమని తెలిపారు. మత్స్యకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చేపల పెంపకం ద్వారా ఉపాధి, ఆదాయం పెంపొందించుకోవాలని సూచించారు. అధికారులకు ప్రత్యేక అధికారి దిశానిర్దేశం సమావేశం ముగింపు సందర్భంగా మండల ప్రత్యేక అధికారి జి. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఒక సమావేశంలో ప్రస్తావించిన సమస్యలపై తదుపరి సమావేశం నాటికి తీసుకున్న చర్యల వివరాలతో అధికారులు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం ఎంపీడీవో హెప్సీబా రాణి మధ్యాహ్నం 3.45 గంటలకు సమావేశం ముగిసినట్లు ప్రకటించారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి..

నల్ల బ్యాడ్జీలతో మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన

ఎల్లారెడ్డి, అక్టోబర్ -30(ప్రజా జ్యోతి)మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, మోడల్ స్కూళ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లుల నిధులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నెలల తరబడి బిల్లులు పెండింగ్ లో ఉండటం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వారికి కనీస వేతనం అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అల్తమాష్, జహంగీర్, ప్రియదర్శిని, లక్ష్మణ్ సింగ్, రాజశేఖర్, బలవంతరావు, విద్యారమణ తదితరులు పాల్గొన్నారు.

పనుల నాణ్యత, కూలీల హాజరు, సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి

కామారెడ్డి రూరల్, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో నిర్వహిస్తున్న వి బి జి రామ్ జి పథకం పనులను గ్రామ పాలకవర్గం శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ గుంటికాడి ప్రవీణ్, గ్రామ కార్యదర్శి శోభ, కారోబార్ రంజిత్, భాస్కరి మల్లేష్ తదితరులు వి బి జి రామ్ జి పనులు జరుగుతున్న ప్రదేశాలను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. కూలీలు చేపడుతున్న పనులను పరిశీలిస్తూ పనులు నిబంధనల ప్రకారం, నాణ్యతతో కొనసాగించాలని సూచించారు. వి బి జి రామ్ జి పథకం ద్వారా గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామ అభివృద్ధికి దోహదపడే పనులను సమర్థవంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామంలో ఉపాధి హామీ పనులు పారదర్శకంగా, నాణ్యతతో కొనసాగేందుకు గ్రామ నిరంతరం పర్యవేక్షిస్తుందని వారు పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ

లబ్ధిదారురాలికి నిర్మాణ పత్రం అందజేసిన సర్పంచ్ అరిగే ధర్మతేజ

బీర్కూరు,అక్టోబర్ 30(ప్రజాజ్యోతి): బీర్కూరు మండల కేంద్రంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారురాలు జూకంటి గంగమణి (భర్త సాయిలు) ఇంటి నిర్మాణానికి గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలికి ఇంటి నిర్మాణ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గంగారం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యమ రాములు, వార్డు సభ్యుడు నవీన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు యామ చిన్న రాములు, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు పోగు పాండు, దుంపల రాజు, వడ్ల బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శ్రీకారం

బీర్కూర్, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): బీర్కూర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతలో భాగంగా లబ్ధిదారురాలు చాకలి లక్ష్మి (భర్త రమేష్) ఇంటి నిర్మాణానికి గురువారం ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మానెవ్వ గంగొండ, వార్డు సభ్యురాలు పుష్పలత రవి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ సాయిలు, మేత్రి బాలమణి, కాంగ్రెస్ నాయకులు శ్రీను పటేల్, అంజయ్య, పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా నాటుసారా పట్టివేత

మహిళ పై ఎక్సైజ్ కేసు నమోదు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు, కామారెడ్డి ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పోశెట్టి ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ జోన్, ఎక్సైజ్ కానిస్టేబుళ్లు మహమ్మద్ గోరి, పవన్ మరియు ఇతర సిబ్బంది శుక్రవారం కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం యెల్లంపేట గ్రామ పరిధిలో రూట్ వాచ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో యాక్టివా వాహనం నంబర్ టీజీ 17 బి ఏ 5823 పై అక్రమంగా 10 లీటర్ల నాటుసారాను తరలిస్తున్న యెల్లంపేట గ్రామానికి చెందిన గుగులోత్ సుగుణ ను గుర్తించారు. ఆమెపై ఎక్సైజ్ అధికారులు ప్రొహిబిషన్ కేసు నమోదు చేశారు.అక్రమ నాటుసారా తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. అక్రమ మద్యం కార్యకలాపాలను అరికట్టేందుకు నిరంతరం నిఘా కొనసాగిస్తూ, ప్రత్యేక తనిఖీలు, దాడులు నిర్వహిస్తామని తెలిపారు.

పిఏసిఎస్ చైర్మన్ గా మాణిగిరి నాగరాజు

ప్రజా జ్యోతి,లింగంపేట్ అక్టోబర్ 30 లింగంపేట మండలంలోని శెట్టిపల్లి,సంగారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా మాణిగిరి నాగరాజు ను ప్రభుత్వం నియమించింది, ఆయనతోపాటు మరో 12 మంది కమిటీ సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది మాణిగిరి నాగరాజు కమిటీ సభ్యులు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు, నాగరాజు మరియు కమిటీ సభ్యులు మాట్లాడుతూ రైతుల పక్షాన ఉంటూ వారికి మేలు చేస్తామని పేర్కొన్నారు.

నూతనంగా ఎన్నికైన చైర్మన్ కి సన్మానం

ప్రజా జ్యోతి,లింగంపేట్ అక్టోబర్ 30 లింగంపేట మండలంలోని శెట్పల్లి, సంగారెడ్డి గ్రామంలో పీఏ సీఎస్ చైర్మన్ గా ఎన్నుకోబడిన మణిగిరి నాగరాజును కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ చాకలి కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాసుల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు రాజమౌళి మరియు వార్డు మెంబర్ బాసు చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టి ఎస్ యు టి ఎఫ్ నిరంతర పోరాటం

317 నుంచి ప్రమోషన్ల వరకు..
ఉద్యోగుల హక్కుల సాధనలో ముందంజ
గురుకుల చరిత్రలోనే తొలిసారిగా
1000కు పైగా ప్రమోషన్లు సాధించాం

కామారెడ్డి రూరల్, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో టీజీ టీ డబ్ల్యూ ఆర్ ఏ ఐ ఎస్ పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎస్ యుటిఎఫ్ (టీఎస్ యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తోందని, ఉద్యోగుల హక్కుల సాధనలో సంఘం ఎప్పుడూ ముందుంటుందని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర వింగ్ టీజీ టీ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సురేందర్ తెలిపారు. గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న గురుకుల ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఉద్యోగులందరూ టీఎస్ యుటిఎఫ్ లో సభ్యులుగా చేరి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర అధ్యక్షులు చావా రవి, ప్రధాన కార్యదర్శి వెంకట్ నాయకత్వంలో, ఇతర యు టి ఎఫ్ నాయకుల సహకారంతో గురుకుల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు, ప్రాతినిధ్యాలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యలపై నిబద్ధతతో, నిజాయితీగా నిరంతరం ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘం టీఎస్ యుటిఎఫ్ అని అన్నారు.

జీవో 317 అమలులో కీలక పాత్ర

జీవో317 విషయంలో ప్రారంభం నుంచే సంఘం గట్టిగా పోరాడిందని, హైకోర్టులో ఇంప్లీడ్ కేసు వేసి అవసరమైన క్లియరెన్స్ సాధించడంలో కృషి చేసిందని తెలిపారు. అనంతరం ప్రమోషన్ల ప్రక్రియకు స్పష్టమైన మార్గం ఏర్పడిందని వివరించారు. గురుకుల విద్యాసంస్థల చరిత్రలోనే తొలిసారిగా 1000కు పైగా ప్రమోషన్లు రావడంలో టీఎస్ యుటిఎఫ్ కృషి కీలకమని పేర్కొన్నారు.

మహాధర్నాతో డైట్ చార్జీల పెంపు

విద్యార్థుల డైట్ చార్జీల పెంపు, టైం టేబుల్ మార్పు వంటి ప్రధాన సమస్యలపై మహాధర్నా నిర్వహించామని తెలిపారు. ఈ పోరాట ఫలితంగా డైట్ చార్జీలు పెరిగాయని, టైం టేబుల్ మార్పు అంశం ఇంకా పెండింగ్‌లో ఉందని, దాని సాధన కోసం భవిష్యత్తులోనూ కృషి చేస్తామని స్పష్టం చేశారు.
బదిలీలు, ప్రమోషన్ల అంశాలపై సెక్రటరీతో జరిగిన సమన్వయ సమావేశంలో పాల్గొని ఉద్యోగుల సమస్యలను, సంఘం డిమాండ్లను స్పష్టంగా వివరించామని తెలిపారు. టైం టేబుల్ మార్పు, 010 పద్దు కింద జీతాలు, హెల్త్ కార్డులు, కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు తదితర అంశాలపై డిప్యూటీ సీఎం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినట్లు వెల్లడించారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ ఉపాధ్యాయులను టి జి టిలుగా ప్రమోట్ చేయాలని మొదటి నుంచీ ప్రాతినిధ్యం వహించామని, తమ ప్రయత్నాల ఫలితంగా హెడ్ ఆఫీస్ నుంచి సర్క్యులర్ వెలువడిందని వివరించారు. ఉద్యోగులందరికీ సమాన ప్రమోషన్ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నామని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులు, ఈ ఎల్ ఎన్‌క్యాష్‌మెంట్, సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ రెమ్యునరేషన్‌తో పాటు ఇతర పెండింగ్ బిల్లుల విడుదల కోసం నిరంతరం ప్రాతినిధ్యం

వహించి అనేక బిల్లులు క్లియర్ చేయించామని తెలిపారు. ప్రిన్సిపాళ్లు, వైస్ ప్రిన్సిపాళ్లు, డిప్యూటీ వార్డెన్ల అలవెన్సుల పెంపు కోసం చేసిన కృషి ఫలించిందని పేర్కొన్నారు. అదేవిధంగా సెకండ్ హిందీ, జూనియర్ లెక్చరర్ మ్యాథ్స్ పోస్టుల మంజూరు కోసం బీఓజీ ఆమోదం పొందేలా కృషి చేశామని, ప్రభుత్వ ఆమోదం కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని తెలిపారు.

రెట్టింపు ఉత్సాహంతో భవిష్యత్తు పోరాటాలు

గురుకుల ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, పదోన్నతులు, పెండింగ్ బిల్లుల విడుదల, మెరుగైన పని పరిస్థితుల కల్పన కోసం భవిష్యత్తులో రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తామని డాక్టర్ సురేందర్ స్పష్టం చేశారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు సంఘం తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీ టీ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ స్థానిక ప్రిన్సిపల్ అమర్ సింగ్, బాన్సువాడ ప్రిన్సిపల్ మాధవరావు, టీఎస్ యుటి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు, జిల్లా కోశాధికారి రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని మేస్త్రి దుర్మరణం!

బాన్సువాడ--బుదిమి రహదారిపై ప్రమాదం
ఇద్దరు కుమార్తెలకు దూరమైన తండ్రి

బాన్సువాడ, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ మేస్త్రి మృతి చెందిన విషాద ఘటన బాన్సువాడ మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కొత్తబాది గ్రామానికి చెందిన కుమ్మరి మహేష్ (40) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. వివరాల్లోకి వెళితే.. బాన్సువాడ మండలం కొత్తబాది గ్రామానికి చెందిన మహేష్ శుక్రవారం మేస్త్రీ పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై బుదిమి గ్రామానికి బయలుదేరాడు. ఈ క్రమంలో బాన్సువాడ--బుదిమి రహదారిపై వెళుతుండగా ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఆయన ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మహేష్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ఘటనాస్థలికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని వివరాలు సేకరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. మహేష్ మృతితో కొత్తబాది గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి ఆకస్మికంగా మృతి చెందడంతో భార్య, పిల్లలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మార్కౌట్

కామారెడ్డి రూరల్, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం ఇస్రోజివాడి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా తుపాకుల పెంటయ్య ఇంటి నిర్మాణానికి శుక్రవారం మార్కౌట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిందం మల్లేశ్, ఉపసర్పంచ్ సిద్ధం స్వామి, పంచాయతీ కార్యదర్శి రవీందర్ రావు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు కొత్త రాజు, బుల్లె బాలమల్లు, గాండ్ల శ్రీనివాస్, మల్లీ గంగయ్య, తుపాకుల శంకర్ తదితరులు పాల్గొన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అందేలా కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 126 మందిపై చర్యలు

1,53,900 జరిమానా

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) ఇద్దరికి ఒక రోజు సామాజిక సేవ.. ఐదుగురికి ఒక రోజు జైలు శిక్ష మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు – – జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, తెలిపారు. కామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడే లక్ష్యంతో జిల్లా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ కఠిన చర్యలు చేపడుతున్నారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 126 మందిపై కేసులు నమోదు కాగా వారిని న్యాయస్థానంలో హాజరుపరిచారు.వీరికి న్యాయస్థానం మొత్తం 1,53,900/– జరిమానా విధించింది. అదేవిధంగా ఇద్దరికి ఒక రోజు సామాజిక సేవ, మరో ఐదుగురికి ఒక రోజు జైలు శిక్ష విధించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల వాహనంపై నియంత్రణ కోల్పోయి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. ఇలాంటి ప్రమాదాల వల్ల వాహనం నడిపే వ్యక్తితో పాటు రహదారిపై ప్రయాణించే అమాయకుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయని పేర్కొన్నారు.ఒక్క క్షణం నిర్లక్ష్యం ఒక కుటుంబం భవిష్యత్తును చీకటి మయం చేస్తుందని, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు పడుతున్న బాధలు వర్ణనాతీతమని తెలిపారు. ఒక్క ప్రాణం కూడా ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ కుటుంబం గురించి ఆలోచించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై జరిమానాలతో పాటు జైలు శిక్ష, సామాజిక సేవ వంటి చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. మద్యం సేవించిన తర్వాత వాహనం నడపకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ సూచించారు.మద్యం సేవించి వాహనం నడపడం నేరం. మీ ప్రాణం మీ కుటుంబానికి ఎంతో విలువైనది. మీ భద్రతతో పాటు ఇతరుల ప్రాణాల భద్రత కోసం బాధ్యతాయుతంగా వ్యవహరించండి.
డ్రైవింగ్‌కు ముందు మద్యం వద్దు.. ఒక్క ప్రాణం కూడా పోకూడదు.

చలో ఢిల్లీ

శాసనసభ్యులు మదన్మోహన్ రావు ఆధ్వర్యంలో ఢిల్లీ
ఎల్లారెడ్డి నియోజకవర్గం నుంచి పయనమైన నాయకులు

సదాశివనగర్, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు. ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఛలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా ఢిల్లీకి బయలుదేరారు. నవంబర్ 1వ తేదీన లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెస్ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఇండియా కూటమి నిర్వహించనున్న ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు నాయకులు ఢిల్లీ పర్యటన చేపట్టారు.ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ మహ్మద్ ఇర్షాదుద్దీన్, గాంధారి పిఎసిఎస్ చైర్మన్ సాయి కుమార్, అడ్లూర్ ఎల్లారెడ్డి మాజీ పిఎసిఎస్ చైర్మన్ మర్రి సదాశివ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పరమేష్, గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజీవ్, సీనియర్ నాయకులు కటికె రమేష్ తదితరులు బయలుదేరారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల హక్కుల సాధన మరియు దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ఇండియా కూటమి చేపడుతున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ, ఢిల్లీలో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు.

పాఠశాల సందర్శన

జిల్లా విద్యాధికారి మల్లికార్జున్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) పీఎం శ్రీ జిల్లా ఉన్నత పాఠశాల రెడ్డిపేట మరియు ఉన్నత పాఠశాల రెడ్డిపేట తండా పాఠశాలలను సందర్శించడం జరిగింది. విద్యార్థుల హాజరు శాతం 100% రావాలి పాఠశాల గ్రాంట్స్ ను బ్యాంకు నుండీ డ్రా చేసి పాఠశాలకు వినియిగించుకోవాలి 10 తరగతి విద్యార్థులకు ఉదయం సాయంకాలం స్పెషల్ క్లాస్ లు నిర్వహించాలి.ఈ అకాడమీక్ ఇయర్ లో 10 వ తరగతి విద్యార్థులు 100%పాస్ అయే విదంగా, 500 మార్కులు 20%విద్యార్థులకు వచ్చే విదంగా విద్యార్థులను ప్రిపేర్ చేయాలి.10 వ తరగతి విద్యార్థులను సిలబస్ మరియు మార్కులను అడిగి తెలుసుకున్నారు.మధ్యాహ్నం భోజనం ను పరిశీలన చేయడం జరిగింది.తరగతి గదులు మరియు టాయిలెట్స్ రూమ్స్ రిక్విర్మెంట్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యా విధానం ఎప్పటికప్పుడు పిల్లలకు అర్థమయ్యే విధంగా బోధనలు చేపట్టాలని పలు సూచనలు చేయడం జరిగింది.

ఖేతి బచావో అభియాన్ లో పాల్గొన్న ఏవో

ప్రజా జ్యోతి,లింగంపేట అక్టోబర్ 30 లింగంపేట మండల కేంద్రంలోని బాయంపల్లి గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ రైతులు మట్టి పరీక్షలు చేయించుకుని సమతుల్య ఎరువులు వాడాలని అడిగి తెలుసుకోవాలన్నారు, నీటి పొదుపు చర్యలను పాటించి పంటల వైవిద్యం చేపట్టాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంతోష్ , ఏ ఈ వో నవ్య తదితరులు పాల్గొన్నారు.

మాల సంఘాల జెఏసి జిల్లా చైర్మెన్ గా బండి రవీందర్

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) : మాల సంఘాల జెఏసి నిజామాబాద్ జిల్లా చైర్మెన్ గా నందిపేట మండలం వన్నెల్ (కే) కు చెందిన బండి రవీందర్ ను నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జెఏసి చైర్మన్ మందాల భాస్కర్ తెలిపారు. జిల్లాకు వచ్చిన ఆయన ఈ మేరకు మాల సంఘాల జెఏసి జిల్లా చైర్మెన్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో ఎస్సీ వర్గీకరణ పేరుతో మాలలకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. మాలలను ఐక్యం చేసి ఉద్యమించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మలాల చైతన్య కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. త్వరలో నిజామాబాద్ జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నామని అన్నారు. జిల్లాలో అన్ని మాల సంఘాలు,యువజన,విద్యార్థులు సంఘాలు కలిసి పని చేయాలని కోరారు. అన్ని వర్గాల మాలలు కలిసి రావాలని కోరారు. జిల్లా చైర్మెన్ గా ఎన్నిక అయిన బండి రవీందర్ మాట్లాడుతూ జిల్లా చైర్మెన్ గా తన బాధ్యతను తప్పకుండా నిర్వహిస్తానని అన్నారు. అందుకు మాలలు కలిసి రావాలి కోరారు.ఈ కార్యక్రమంలో మాల సంఘాల జెఏసి నేతలు రాహుల్, లింగన్న,సంజీవ్ లు పాల్గొన్నారు.

గర్గుల్‌లో ఘనంగా డీసీసీ కార్యదర్శి రవితేజ గౌడ్ జన్మదిన వేడుకలు

యువత, గ్రామ ప్రజల మధ్య ఆనందోత్సాహాల నడుమ వేడుకలు

కామారెడ్డి రూరల్, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో డీసీసీ కార్యదర్శి రవితేజ గౌడ్ జన్మదిన వేడుకలను గ్రామ యువత, యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ యువకులు, యూత్ సభ్యులు కలిసి జన్మదిన వేడుకల్లో పాల్గొని రవితేజ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ సభ్యులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, యువత చూపిన అభిమానంతో జన్మదిన వేడుకలు సందడిగా సాగాయి.

నల్ల బ్యాడ్జీలతో ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల నిరసన...

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

సదాశివనగర్, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) మోడల్ స్కూల్ (ఆదర్శ పాఠశాల) ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని శుక్రవారం సదాశివనగర్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్నం భోజనం విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, మోడల్ స్కూళ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లుల నిధులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నెలల తరబడి బిల్లులు పెండింగ్ లో ఉండటం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని 010 పద్దు ద్వారా వేతనాలు ఉపాధ్యాయులకు ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా 010 పద్దు ద్వారా నెలవారి వేతనాలు చెల్లించాలి మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు అర్హులైన వారికి కారుణ్య నియామకాలు చేపట్టాలి సర్వీస్ నిబంధనల ప్రకారం ప్రమోషన్స్ కల్పించాలి అర్హులైన టీజీటీ ఉపాధ్యాయులకు నోషనల్ ప్రయోజనాలు కల్పించాలంటూ ఈ కార్యక్రమంలో సదాశివనగర్ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.

సిరికొండ పోలీస్ స్టేషన్‌లో పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం -- పోలీస్ వ్యవస్థపై ప్రత్యక్ష అవగాహన

సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండల కేంద్రంలోని విద్యార్థుల్లో పోలీస్ శాఖ పనితీరు, విధులు, బాధ్యతలు, చట్టాలు మరియు పౌరుల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంపొందించడంతో పాటు, చిన్ననాటి నుంచే చట్టాల పట్ల గౌరవం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను అలవర్చాలనే ముఖ్య ఉద్దేశంతో సిరికొండ పోలీస్ స్టేషన్‌లో పాఠశాల విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ధర్పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామన్ మరియు సిరికొండ ఎస్ఐ రామకృష్ణ హాజరై విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరు, పోలీసుల విధులు, బాధ్యతలు మరియు ప్రజల రక్షణ కోసం చేపట్టే వివిధ చర్యల గురించి వివరించారు.

పోలీస్ స్టేషన్ పనితీరుపై ప్రత్యక్ష అవగాహన

ఈ సందర్భంగా విద్యార్థులను పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలకు తీసుకెళ్లి, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు ఎలా స్వీకరిస్తారు, ఎఫ్ఐఆర్ ఎలా నమోదు చేస్తారు, నేరాల దర్యాప్తు ఎలా నిర్వహిస్తారు, సాక్ష్యాధారాలను ఎలా సేకరిస్తారు, కేసులకు సంబంధించిన రికార్డులను ఎలా నిర్వహిస్తారు అనే విషయాలను వివరించడం జరిగింది. అలాగే పోలీస్ శాఖలో ఉపయోగించే వైర్‌లెస్ కమ్యూనికేషన్ వ్యవస్థ, కంప్యూటర్లు, సీసీటీవీ కెమెరాలు, పోలీస్ వాహనాలు, ఇతర సాంకేతిక పరికరాలను విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించి వాటి ఉపయోగం, ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ ఎలా స్పందిస్తుంది, ప్రజలకు ఏ విధంగా రక్షణ కల్పిస్తుంది అనే అంశాలపై అవగాహన కల్పించారు.

విద్యార్థులకు కల్పించిన ముఖ్యమైన అవగాహన అంశాలు

రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నియమాలు: రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కార్లలో సీట్ బెల్ట్ ఉపయోగించడం, మైనర్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండటం, రోడ్డు దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం జరిగింది. సైబర్ నేరాలు మరియు సోషల్ మీడియా వినియోగం: ప్రస్తుత కాలంలో పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, ఓటీపీ మోసాలు, అనుమానాస్పద లింకులు, సోషల్ మీడియా ద్వారా జరిగే వేధింపులు మరియు వ్యక్తిగత సమాచార దుర్వినియోగం గురించి వివరించి, ఇంటర్నెట్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది. బాలల భద్రత మరియు వ్యక్తిగత రక్షణ: గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్, బాలలపై జరిగే వేధింపులు, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తత, తమకు ఎదురయ్యే ఇబ్బందులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు వెంటనే తెలియజేయాల్సిన అవసరాన్ని వివరించడం జరిగింది. మాదకద్రవ్యాల నిర్మూలన: గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్ప్రభావాలను వివరించి, విద్యార్థులు ఎలాంటి చెడు అలవాట్లకు లోనుకాకుండా తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించడం జరిగింది. మహిళలు మరియు బాలికల భద్రత: మహిళలు, బాలికల పట్ల గౌరవభావంతో మెలగాలని, ఎలాంటి వేధింపులు లేదా అసభ్య ప్రవర్తనను సహించకుండా సంబంధిత అధికారులకు తెలియజేయాలని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారి భద్రతకు అందుబాటులో ఉంటుందని వివరించడం జరిగింది. చట్టాల పట్ల గౌరవం మరియు పౌర బాధ్యత: ప్రతి పౌరుడు చట్టాలను గౌరవించడం, ఇతరుల హక్కులను పరిరక్షించడం, సమాజంలో శాంతిభద్రతలకు సహకరించడం, నేరాలకు మరియు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండటం వంటి అంశాలను వివరించడం జరిగింది. అత్యవసర సేవలు మరియు పోలీసుల సహాయం: ఏదైనా ప్రమాదం, వేధింపులు, అనుమానాస్పద కార్యకలాపాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు డయల్ 112 ద్వారా పోలీసుల సహాయం పొందవచ్చని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.

ధర్పల్లి సీఐ రామన్ మాట్లాడుతూ:

విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, వారు చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని సూచించారు. చిన్ననాటి నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండటం వల్ల భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు, మాదకద్రవ్యాలకు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తమ లక్ష్యాలను సాధించడానికి కష్టపడి చదవాలని సూచించారు.

సిరికొండ ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ:

పోలీస్ స్టేషన్ అనేది కేవలం నేరాలు జరిగినప్పుడు మాత్రమే సంప్రదించే ప్రదేశం కాదని, ప్రజల రక్షణ, భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసే వ్యవస్థ అని వివరించారు. ముఖ్యంగా విద్యార్థుల్లో పోలీసుల పట్ల ఉన్న భయాన్ని తొలగించి, పోలీస్ శాఖపై నమ్మకం మరియు స్నేహపూర్వక భావన పెంపొందించడమే ఓపెన్ హౌస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని, తమకు తెలిసిన నేరాలు, బాలలపై వేధింపులు, సైబర్ మోసాలు వంటి విషయాలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు సమాజంలో మంచి మార్పుకు దోహదపడే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

విద్యార్థుల స్పందన

ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని పోలీస్ అధికారులతో ముఖాముఖిగా మాట్లాడి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. పోలీస్ స్టేషన్ పనితీరును ప్రత్యక్షంగా తెలుసుకోవడంతో పాటు పోలీస్ శాఖలో ఉపయోగించే పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం, నేరాల నియంత్రణ విధానాల గురించి తెలుసుకుని ఆసక్తి కనబరిచారు. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పోలీస్ వ్యవస్థపై ప్రత్యక్ష అవగాహన కల్పించడంతో పాటు, పోలీస్ మరియు ప్రజల మధ్య, ముఖ్యంగా విద్యార్థులు మరియు పోలీసుల మధ్య స్నేహపూర్వక సంబంధాలను మరింత బలోపేతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామన్, సిరికొండ ఎస్ఐ రామకృష్ణ మరియు సిరికొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

అడ్మిషన్లు సరే ... కాలేజి ఎక్కడా?

సోషల్ మీడియాలో యాడ్ లతో విస్తృత ప్రచారం

. చర్చనీయాంశంగా మారిన రిసోనెన్స్ కాలేజి వ్యవహారం

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఒక జూనియర్ కాలేజి వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. కార్పొరేట్ కళాశాలగా 2026-27 విద్యా సంవత్సరంలో ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు ఆర్భాటంగా ప్రచారం చేశారు. వీఐపీలను, ప్రముఖులను పిలిచి ప్రైవేట్ హోటల్ లో ప్రారంభ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. కానీ ఇప్పటి వరకు ఎక్కడా ఆ కాలేజి అడ్రస్ అనే విషయాన్ని మాత్రం బహిర్గతం చేయడం లేదు. కానీ 2027-28 విద్య సంవత్సరంకు సంబంధించి అడ్మిషన్లను చేస్తుండడం మాత్రం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. నగరంలో కార్పొరేట్ కళాశాలలకు కొదవ లేదు. ఇప్పటికే ఉన్న కళాశాలలకు చాలా వాటికి అనుమతులు లేవని ఆరోపణలున్నాయి. బోర్డు నుంచి అనుమతులు రాకముందే కళాశాలలను ఏర్పాటు చేసి వాటిలో బ్రాంచ్ లను కొత్తగా అడ్మిషన్లు తీసుకుంటున్న ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు అటు కన్నెత్తి చూడడం లేదు. వివాదాలు, ఎన్ వోసీలు లేవని చాలా కళాశాలలకు ఇంటర్మీడియట్ బోర్డు అనుమతులు ఇవ్వలేదు. రాష్ట్రంలో దాదాపు 150 కళాశాలలకు అనుమతులు లేవని బోర్డు ప్రకటించినా జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు మాత్రం క్షేత్రస్థాయికి వెళ్లి అనుమతులు లేని కళాశాలలకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రిసోనెన్స్ కళాశాల ఏర్పాటు చేశామని ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటున్నప్పటికీ కేరాఫ్ అడ్రస్ మాత్రం చూపించకపోవడంపై అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. లక్షల్లో ఫీజులు అడ్మిషన్ల పేరుతో తీసుకుని బోర్డు తిప్పేస్తే విద్యార్థుల భవిష్యత్తు ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా జిల్లా కేంద్రంలో అధికార యంత్రాంగం కొలువుదీరిన ప్రాంతంలోనే ఎలాంటి అనుమతులు లేకుండా కనీసం కాలేజి ఎక్కడ ఉందో తెలుపకుండా అడ్మి షన్లు జరుగుతున్నా బోర్డు అధికారులు అటువైపు వెళ్లకపోవడంపై విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

. . . ప్రచారం మాత్రమే చేస్తున్నారు . . .అడ్మిషన్లు చేయడం లేదు : డిఐఈవో రవికుమార్

రిసోనెన్స్ కాలేజికి సంబంధించి ఎలాంటి అడ్మిషన్లు జరుగడం లేదు. కేవలం ప్రచారం మాత్రమే చేసుకుంటున్నారు. ఇటీవల ఈ విషయంపై కొందరు విద్యార్థి సంఘాల నాయకులు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. కాలేజికి సంబంధించిన భవనం కానీ, అడ్మిషన్ల ప్రక్రియ గురించి ఎలాంటి సమాచారం లేదు.

పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు పోలీస్ వ్యవస్థపై అవగాహన

ముప్కాల్, ప్రజాజోతి అక్టోబర్ 30 ముప్కాల్ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ముప్కాల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ జాన్ రెడ్డి, ఎస్సై కిరణ్ పాల్ పాల్గొని విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరు, పోలీస్ స్టేషన్ వ్యవస్థ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర గురించి వివరించారు. పోలీస్ స్టేషన్ ఎలా పనిచేస్తుంది? అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించాలి, చట్టాలను ఎలా గౌరవించాలి, అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోలీస్ శాఖకు సంబంధించిన పలు సందేహాలను అధికారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను అధికారులు గుర్తుచేశారు. విద్యార్థులు చిన్నతనం నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, చట్టాల పట్ల గౌరవం కలిగి ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టులో చోటు దక్కించుకున్న సురేష్

ముప్కాల్, ప్రజాజోతి అక్టోబర్ 30 ముప్కాల్ మండల కేంద్రంలోని భూదేవి ఇండోర్ స్టేడియంలో శిక్షణ అనంతరం గత నెల వేములవాడలో నిర్వహించిన 52వ జూనియర్ కబడ్డీ ఛాంపియ న్‌షిప్ పోటీల్లో నిజామాబాద్ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించి ప్రతిభ కనబరిచిన సురేష్ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఈ విషయాన్ని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ. లింగయ్య, కార్యదర్శి కె. గంగాధర్ రెడ్డి తెలిపారు. పోటీల్లో సురేష్ కనబరిచిన ప్రతిభ ఆధారంగా రాష్ట్ర జట్టు ప్రాబబుల్స్‌లో స్థానం సంపాదించుకున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం సురేష్ హైదరాబాద్‌లోని సిటీ కాలేజీలో బీఏ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అతని స్వస్థలం ఇందల్‌వాయి మండలంలోని ఇందల్‌వాయి తండా. సురేష్ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంపై కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, గ్రామస్తులు, తోటి క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

గర్గుల్‌లో ఘనంగా డీసీసీ కార్యదర్శి రవితేజ గౌడ్ జన్మదిన వేడుకలు

యువత, గ్రామ ప్రజల మధ్య ఆనందోత్సాహాల నడుమ వేడుకలు

కామారెడ్డి రూరల్, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో డీసీసీ కార్యదర్శి రవితేజ గౌడ్ జన్మదిన వేడుకలను గ్రామ యువత, యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ యువకులు, యూత్ సభ్యులు కలిసి జన్మదిన వేడుకల్లో పాల్గొని రవితేజ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ సభ్యులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, యువత చూపిన అభిమానంతో జన్మదిన వేడుకలు సందడిగా సాగాయి.

ఇసుక ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి

డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న స్థానికులు



జుక్కల్, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) ఇసుక ట్రాక్టర్ ఢీకొని ఓ మేస్త్రి మృతి చెందిన ఘటన జుక్కల్ మండల పరిధిలో చోటుచేసుకుంది. బస్వపూర్ గ్రామానికి చెందిన మోకేడు జాలయ్య (55) శుక్రవారం సాయంత్రం లూనాపై బిచ్కుంద నుంచి స్వగ్రామానికి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మహమ్మదాబాద్ రోడ్డు సమీపంలోని కోళ్ల ఫారం వద్దకు చేరుకోగానే వేగంగా వచ్చిన ఇసుక ట్రాక్టర్ జాలయ్య ప్రయాణిస్తున్న లూనాను ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు, ప్రయాణికులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. అనంతరం ట్రాక్టర్ డ్రైవర్‌ను స్థానికులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న సంబంధిత అధికారులు ఘటనపై వివరాలు సేకరిస్తున్నట్లు తెలిసింది. ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది. మృతుడు జాలయ్యకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో బస్వపూర్ గ్రామంలో విషాదం నెలకొంది.

అన్సాన్‌పల్లి గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఏవో శ్రీకాంత్

ఇందల్వాయి(ప్రజా జ్యోతి) అక్టోబర్. 30 ఇందల్వాయి మండలం అన్సాన్‌పల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ సౌజన్యంతో రైతులకి ఆర్ పి ల్ ఆధారిత శిక్షణ లో నూనె గింజల సాగుని ప్రోత్సహించడం మరియి తక్కువ నీటితో చిరుధాన్యల సాగుని విస్తరించడం పైన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏ డి ఏ)నిజామాబాద్ రూరల్ శ్రీ అంజి ప్రసాద్ గారు, మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ గారు ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గిపోయే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని, జొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజల వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. అలాగే ఉద్యానవన అధికారి రోహిత్ గారు ఆయిల్‌పామ్ సాగు ప్రాముఖ్యతను, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు మరియు ప్రోత్సాహకాలను వివరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో చిరుధాన్యాల సాగు ప్రాముఖ్యతను కూడా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మౌనిక నిఖిల్, ఉపసర్పంచ్ గంగాధర్, ఏటీఎం ఏ డైరెక్టర్, ఏ ఈ ఓ మనోజ్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద కవితకు ఘన స్వాగతం

ఇందల్వాయి:(ప్రజా జ్యోతి) అక్టోబర్. 30 ఇందల్వాయి మండల కేంద్రంలోని టోల్ ప్లాజా వద్ద నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి అలీమ్ భాయ్ ఆధ్వర్యంలో కవితకు ఘన స్వాగతం పలికారు. ఇంద్రవెల్లిలో నిర్వహించనున్న టీఆర్ఎస్ పంచజన్య మహాసభకు వెళ్తున్న కవితకు టోల్ ప్లాజా వద్ద నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఇంద్రవెల్లిలో జరిగే పంచజన్య మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో టీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీకి అధికారం అప్పగిస్తే ఏం చేస్తుందో, గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసిందో, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోందో ప్రజలకు బాగా తెలుసని అన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల్లో పార్టీకి ఆదరణ పెరుగుతోందని, పార్టీపై ఎంతోమంది ఆశలు పెట్టుకున్నారని, వారి ఆశలు నెరవేరాలని ఆకాంక్షించారు. అనంతరం ఇందల్వాయి టోల్ ప్లాజా నుంచి ఇంద్రవెల్లిలో జరిగే పంచజన్య మహాసభకు ఆమె బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో దొంత ప్రవీణ్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు రజాక్ భాయ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు గడ్కోల్ గ్రామానికి చెందిన సత్యశోధక్ విద్యార్థిని ఎంపిక

సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన రెబ్బ హరిప్రియ రాష్ట్ర స్థాయి స్టాప్ బాల్ పోటీలకు ఎంపికైంది నిర్మల్ జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 31 నుంచి నవంబర్ 2 వరకు నిర్మల్‌లోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించనున్న 12వ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ అంతర్‌జిల్లా సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ 2026--27 బాలికల విభాగం పోటీలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థిని రెబ్బ హరిప్రియ ఎంపికైందని తెలుపుటకు సంతోషిస్తున్నాము.జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో తన ప్రతిభను చాటుకుని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. నర్సయ్య విద్యార్థిని హరిప్రియకు జ్ఞాపికను అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో పాటు జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పూర్తి ఆత్మవిశ్వాసంతో పాల్గొని, తన ప్రతిభను చాటుతూ పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు

తీసుకురావాలని హరిప్రియకు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్, అనికేత్ పాల్గొన్నారు. విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు, సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

మై ఫీల్డ్ రెస్టారెంట్ ప్రారంభం

ఇందల్వాయి (ప్రజా జ్యోతి) అక్టోబర్. 30 ఇందల్వాయి: మండల కేంద్రంలోని టోల్ ప్లాజా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మై ఫీల్డ్ రెస్టారెంట్‌ను తహసీల్దార్ జి. బాలయ్య, ఎంపీడీవో అనంతరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా రెస్టారెంట్ యజమానులు కచకాల శ్రీనివాస్, పాశం కుమార్ మాట్లాడుతూ వినియోగదారులకు ఎప్పుడైనా, ఏ సమయంలోనైనా నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు మై ఫీల్డ్ రెస్టారెంట్ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ప్రత్యేకమైన రుచులతో, నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ వినియోగదారుల ఆదరణ పొందడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రెస్టారెంట్‌ను ఆదరించాలని కోరారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు గ్రామ సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతల కిషన్, ఇందల్వాయి పీఏసీఎస్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై రెస్టారెంట్ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.

పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలను తహసీల్దార్ రవీందర్ రావు ఆకస్మికంగా తనిఖీ

సిరికొండ మండల కేంద్రంలోని పి ఏం శ్రీతెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసిల్దార్ రవీందర్రావుఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధన, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, భోజన నాణ్యత, వంటశాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా పరిశీలించి, నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు.అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు జరుగుతున్న బోధనా విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను, పాఠ్యాంశాలపై అవగాహనను, ఉపాధ్యాయుల బోధనా తీరును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చదువులో మరింత ప్రతిభ కనబరచేందుకు క్రమశిక్షణతో, నిరంతర సాధనతో ముందుకు సాగాలని సూచించారు.అనంతరం పాఠశాల వసతిగృహాన్ని సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలు, భోజన ఏర్పాట్లు, తాగునీటి సదుపాయం, పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్లు, వంటగది తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వసతిగృహ విద్యార్థులకు తహసీల్దార్ రవీందర్ రావు గారు టవల్స్ పంపిణీ చేశారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ వసతిగృహంలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కొనసాగించాలని తెలిపారు.ఈ సందర్భంగా తహసీల్దార్ రవీందర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన వసతులు, పౌష్టికాహారం అందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని, పాఠశాల మరియు వసతిగృహ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా చూడాలని సూచించారు.పాఠశాలలో విద్యా

ప్రమాణాల పెంపు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్ రావు, పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, కేర్‌టేకర్ ప్రశాంతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటలు వేసుకోవాలని అవగాహన సదస్సు : టీ నర్సయ్య

సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండలంలోని పెద్ద వాల్గోట్ గ్రామంలో రైతులకు ఎల్ నినో ప్రభావం, ఆరుతడి పంటలు వేసుకోవాలని అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి టి నర్సయ్య మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గిపోవడం, విద్యుత్ కొరత ఏర్పడే అవకాశం ఉన్నందువల్ల రైతులు వరి పంట బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయడంపై దృష్టి సాధించాలి. ఆరుతడి పంటలైన శనగలు మినుములు కుసుమ పొద్దుతిరుగుడు జొన్నలు కూరగాయలు వంటి తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలి. వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయడం వలన నేల యొక్క సారవంతం మరియు నీటిని నిలుపుకునే శక్తి మెరుగుపడుతుంది. నీటి వనరులను కాపాడుకోవడం వలన భవిష్యత్తులో నీటి కొరతను ఎదుర్కోవచ్చు. తక్కువ నేటితో పండే పంటలను ఎంచుకొని రైతులు నష్టపోకుండా ఆలోచన చేయాలి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్, ఉప సర్పంచ్ రాములు, వ్యవసాయ అధికారినర్సయ్య,ఏఈఓ మోహన్ మరియు రైతులు పాల్గొనారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ధరలను అరికట్టాలి

సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ
జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ధరలను అరికట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం, లోటు వర్షాల నేపథ్యంలో నిత్యావసరాల ధరలు ఇప్పుడే ఆకాశాన్ని అంటుతున్నాయని, మార్కెట్‌లో గత రెండు సంవత్సరాల క్రితం దాన్యం ను గోదాములలో దాచిపెట్టి ఎల్ నినో భూతం చూపెట్టి బ్లాక్ మార్కెట్ ద్వారా దందా చేస్తున్నారనీ, కృత్రిమ కొరత సృష్టిస్తున్నారన్నారు. ఇలాంటి వాటిపై ఒక టాస్క్‌ను అధికారుల బృందంతో ఏర్పాటు చేసి ఎల్ నినో ప్రభావం పోయేంత వరకు నిత్యావసరాల ధరలు ప్రభుత్వ నియంత్రణలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ప్రభుత్వం పేదలకు ఇస్తున్న రేషన్ బియ్యం ఒక వ్యక్తికి 6 కిలోల బియ్యం

అందిస్తుందని, అది సరిపోవడం లేదని ఒక్కొక్కరికి 12 కిలోల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ మధ్య ప్రకటించినట్లు నిత్యావసర వస్తువులు అందించాలని, రేషన్ కార్డు లేని పేదలను, సంచార కుటుంబాలను గుర్తించి వారికి ఉచితంగా బియ్యం, నిత్యావసర వస్తువులు అందించాలన్నారు. ఉపాధి హామీలో పని దినాలను పెంచాలని, ఉపాధి లేక, జాబ్ కార్డు లేని వారికి ఉపాధి హామీలో పని కల్పించాలని, వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలన్నారు. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీగా ఇస్తామని చెప్పిన 2,000 ఆర్థిక సహాయాన్ని ఈ సందర్భంలో ఇవ్వాలని, ప్రతి ఇంట్లో నీరు వృథా కాకుండా పట్టణాల్లో??పల్లెల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం 9,000 ఆర్థిక సహాయం చేయాలన్నారు. ఎల్ నినో ప్రభావం ఉన్నందున పంటలు పండించలేని స్థితి, కార్మికులు,కూలీలకు పని దొరకలేని స్థితి రాబోతుంది కావున విద్యార్థుల ఫీజులు మాఫీ చేయాలి ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టాలి.ప్రభుత్వ ఉద్యోగుల జీతాల నుండి ప్రతి సంవత్సరం కట్ చేస్తున్న హరిత నిధిని ప్రస్తుత విపత్తు సమయంలో ప్రజల కోసం ఖర్చు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు సూర్య శివాజీ, ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూరు భూమయ్య,ఐఎఫ్టియు నాయకులు శివ కుమార్, మోహన్,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలలో రోబోటిక్స్ పై వర్క్ షాప్

బాల్కొండ పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

బాల్కొండ, (ప్రజా జ్యోతి) అక్టోబర్ 30 విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించి, నూతన ఆవిష్కరణల దిశగా వారిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండ లో సోహం రోబోటిక్స్ ఇన్ అకాడమీ ఆధ్వర్యంలో రోబోటిక్స్ శిక్షణ కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంస్థ ప్రతినిధులు ప్రతి పదిహేను రోజులకు ఒకసారి పాఠశాలను సందర్శించి విద్యార్థులకు రోబోటిక్స్పై అవగాహన కల్పిస్తారు.రోబోటిక్స్ కు సంబంధించిన ప్రాథమిక అంశాలతో పాటు,రోబోట్ల పనితీరు, వాటి నిర్మాణం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాలను వివరిస్తారనీ, అంతేకాకుండా విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ అందిస్తూ స్వయంగా ప్రయోగాలు చేసి నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తారు.ఈ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలు,తార్కిక ఆలోచనా సామర్యం పెంపొందుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్ అశాభావం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో సాంకేతిక రంగంలో రాణించేందుకు ఈ కార్య క్రమం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగప డుతుందని పేర్కొన్నారు. పాఠశాలలో ఆధునిక సాంకేతిక విద్యకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన తెలిపారు.ఈ రోబోటిక్ శిక్షణ కార్యక్రమం లో సోహన్ రోబోటిక్స్ శిక్షకులు మేఘన,శకుంతల పాల్గొని విద్యార్థులకు శిక్షణ నేర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రశాంత్ కుమార్,రామ్ కిషన్,శైలజ, రూప తదితరులు పాల్గొన్నారు.

పదవి విరమణ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం

ప్రజాజ్యోతి,ఏర్గట్ల:మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం (ఎంఆర్‌సీ)లో మండల విద్యాధికారి ఆనందరావు ఆధ్వర్యంలో ఏర్గట్ల ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు మాసిని నారాయణ పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆయనను శాలువాతో సత్కరించి, విద్యారంగానికి అందించిన సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కొమరగిరి కృష్ణాచారి, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఢిల్లీకి బయలుదేరిన జిల్లా కాంగ్రెస్ నాయకులు

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) : నవంబర్ 1న జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలో రాంలీలా మైదాన్ లో జరిగే ఓట్ బచావో దేశ్ బచావో భారీ సభకు నిజామాబాద్ అర్బన్ నుంచి శుక్రవారం బస్సులలో కాంగ్రెస్ నాయకులు భారీగా బయలుదేరారు. నగర కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో, డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, డీసీసీమాజీ అధ్యక్షులు గడుగు గంగాధర్, నగర మేయర్ ఉమారాణిలు జెండా ఊపి ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ సభను విజయవంతం చేయడానికి నిజామాబాద్ నగరంలోని అన్ని డివిజన్ల కాంగ్రెస్ అధ్యక్షులు, కార్పొరేటర్లు, ముఖ్య నాయకులను ఒకతాటిపైకి తెచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నిజామాబాద్ నగరం నుండి బస్సుల ద్వారా, ట్రైన్ ల ద్వారా, విమానాల ద్వారా ఇతర రవాణా సౌకర్యాల ద్వారా సుమారు 100 మందికి పైగా ఢిల్లీకి బయలుదేరడం జరుగుతుందని తెలిపారు.

నకిలీ ఏజెంట్ను పట్టుకున్న ఆర్మూర్ పోలీసులు

ఆర్మూర్, (ప్రజా జ్యోతి) అక్టోబర్ 30: ఆర్మూరు పట్టణంలో మహాలక్ష్మి కాలనీ నందు,షైన్ అబ్రాడ్ కన్సల్టెన్సీ పేరు మీద ఇతర దేశాలకు పాస్పోర్టు, వీసాలు ఇప్పించి పంపుతామని,ఒక కన్సల్టెన్సీని ఎలాంటి పర్మిషన్ లేకుండా ఏర్పాటు చేసి,తద్వారా ఎక్కువ మొత్తంలో ప్రజలను మోసం చేసినటువంటి షేక్ తాహా అలియాస్ షేక్ సైఫ్,తండ్రి పేరు సలీం వయసు 26 సంవత్సరాలు,వృత్తి కన్సల్టెన్సీ బిజినెస్,నివాసం ఆర్మూర్ అను వ్యక్తిని ఈరోజు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం జరిగింది.వివరాల్లోకి వెళితే గత కొన్ని సంవత్సరాలుగా ఆర్మూర్ పట్టణము మరియు నిజామాబాద్ జిల్లాలోని వివిధ మండలాలు బాల్కొండ,కమ్మర్పల్లి, మోర్తాడు,నందిపేట్, వేల్పూరు, జక్రన్ పల్లి, నిజామాబాద్,ముప్కాల్ మండలంలోని వివిధ గ్రామాలు,అంతేకాకుండా కరీంనగర్,జగిత్యాల,నిర్మల్ జిల్లాలలోని పలువురి వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసి, ఇజ్రాయిల్,రష్యా మొదలగు దేశాలకు పంపిస్తానని,వర్క్ వీసాలు ఇప్పిస్తానని చెప్పి, ఒక్కొక్కరి దగ్గర నుండి మూడు నుంచి పది లక్షల రూపాయల వరకు డబ్బులు వసూలు చేసి, సరియైన వీసాలు ఇవ్వకుండా,కొంతమందికి విసిట్ వీసాలు ఇచ్చి, మరికొందరికి అసలుకే ఎలాంటి వీసాలు ఇవ్వకుండా పాస్పోర్ట్ లు దగ్గర పెట్టుకొని,మోసం చేసి తిరుగుతున్న షేక్ సైఫ్ మీద ఫిర్యాదు రాగా,కేసు నమోదు చేసి అతనిని పట్టుకొని విచారణ చేసిన అనంతరం అతని వద్ద ఒక కారు మరియు సెల్ఫోన్ సీజ్ చేసి కోర్టులో హాజరు పరచడం జరిగింది.ఇట్టి వ్యక్తి పైన మరియు ఇతని బాధితులు ఎవరైనా ఉన్నయెడల మీ మీ మండల పరిధిలోని పోలీస్ స్టేషన్లలో గాని లేదా ఆర్మూర్ పోలీస్ స్టేషన్ నందు గాని సంప్రదించిన ఎడల,చట్ట ప్రకారంగా మీకు తగిన సహాయాన్ని అందించడానికి వీలవుతుంది.కాబట్టి షైన్ అబ్రాడ్ కన్సల్టెన్సీ బాధితులు ఎవరైనా ఉన్నయెడల తక్షణమే పోలీసు వారిని సంప్రదించాలని కోరడం జరుగుతుంది.తదుపరి ఇతడు ఎంత

మంది వద్ద ఇలా డబ్బులు తీసుకుని మోసం చేసిన విషయము మరియు ఇతని యొక్క కంపెనీ వివరాలను విచారణలో తెలుసుకొని తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.పోలీస్ సిబ్బంది తెలిపారు.

ఎల్నినో వేళ.. సాగులో కొత్త బాట!

జై జవాన్ ఆగ్రో ఫార్మింగ్పై కలెక్టర్
ఇలా త్రిపాఠి ప్రశంసల జల్లు.
ఆర్మీ నుంచి వ్యవసాయ రంగంలోకి..
ఆదర్శంగా నవీన్ కుమార్.
తక్కువ నీటితో అధిక దిగుబడులే లక్ష్యంగా సాగు.
సేంద్రియ పద్ధతులతో పాటు చేపలు, నాటుకోళ్ల పెంపకం
నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత: కలెక్టర్

ఎడపల్లి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): ఒకవైపు ఎల్నినో ప్రభావంతో నీటి లభ్యతపై ఆందోళనలు.. మరోవైపు పెరుగుతున్న సాగు ఖర్చులు! ఈ పరిస్థితుల్లో సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించే ప్రత్యామ్నాయ సాగు విధానాల వైపు రైతులు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సేంద్రియ వ్యవసాయం, సమీకృత సాగు, పంటల వైవిధ్యీకరణతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని స్పష్టం చేశారు. ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలో ఆర్మీ మాజీ ఉద్యోగి సీహెచ్. నవీన్ కుమార్ నిర్వహిస్తున్న 'జై జవాన్ ఆగ్రో ఫార్మింగ్' క్షేత్రాన్ని శుక్రవారం సందర్శించిన కలెక్టర్.. అక్కడ అమలు చేస్తున్న వినూత్న వ్యవసాయ పద్ధతులను పరిశీలించి, ఆదర్శ రైతు కృషిని అభినందించారు.

సేంద్రియ సాగుతో సమీకృత వ్యవసాయం!

జై జవాన్ ఆగ్రో ఫార్మింగ్ క్షేత్రంలో ఆకు కూరలు, వివిధ రకాల కూరగాయలు, పూల తోటలు, పండ్ల మొక్కలతో పాటు గానుగ, ఆయిల్పామ్, అరటి, కొబ్బరి వంటి పంటలను సాగు చేస్తున్నారు. వ్యవసాయానికి అనుబంధంగా చేపల పెంపకం, నాటుకోళ్ల పెంపకం చేపడుతూ ఆదాయ మార్గాలను విస్తరించుకుంటున్నారు. సేంద్రియ పద్ధతుల్లో పండించిన పంటలతో వివిధ ఉత్పత్తులను తయారు చేసి, ఆన్లైన్ వేదికల ద్వారా విక్రయించడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తులకు అదనపు విలువ కల్పిస్తున్న తీరును కలెక్టర్ ఆసక్తిగా తెలుసుకున్నారు.

వ్యర్థాలే సేంద్రియ ఎరువులుగా..

పాడి పశువుల పెంపకాన్ని వ్యవసాయంతో అనుసంధానిస్తూ వాటి పేడ, మూత్రంతో జీవామృతం తయారు చేసి పంటలకు వినియోగిస్తున్నారు. భూగర్భ జలాల పెంపుతో పాటు నీటి వృథాను అరికట్టేందుకు వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలను ఏర్పాటు చేసుకున్నారు. ప్రకృతి వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ సేంద్రియ పద్ధతుల్లో సాగు చేస్తున్న విధానాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు.

రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. ఎల్నినో ప్రభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. శనగ, మినుములు వంటి పప్పుదినుసు పంటల సాగును ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖ ద్వారా రాయితీపై విత్తనాలు అందిస్తున్నట్లు తెలిపారు. నీటి సంరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

ఆర్మీ నుంచి అన్నదాతగా.. అభినందనలు.

దేశ రక్షణ కోసం ఆర్మీలో సేవలందించిన అనంతరం వ్యవసాయ రంగంలోకి అడుగుపెట్టి, ఆధునిక సాంకేతికతను సేంద్రియ సాగుతో సమన్వయం చేస్తున్న నవీన్ కుమార్ను ఇతర రైతులు స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆయన తల్లి పుష్ప సైతం సేంద్రియ వ్యవసాయంలో భాగస్వామ్యం అవుతూ సాగు పద్ధతులపై అవగాహన కలిగి ఉండడం అభినందనీయమన్నారు. ఈ క్షేత్రాన్ని ఆదర్శంగా తీసుకుని ఇతర రైతులకు కూడా ఇక్కడ క్షేత్రస్థాయి అవగాహన కల్పిస్తామని తెలిపారు.తక్కువ నీటి వినియోగం.. సేంద్రియ సాగు.. పంటల వైవిధ్యీకరణ.. అనుబంధ రంగాల ద్వారా అదనపు ఆదాయం.. ఇలా సమీకృత వ్యవసాయానికి జై జవాన్ ఆగ్రో ఫార్మింగ్ క్షేత్రం ఆదర్శంగా నిలుస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో తాను సందర్శించిన వ్యవసాయ క్షేత్రాల్లో ఇది తనకు ఎంతో సంతృప్తిని కలిగించిందని ప్రశంసించారు. నవీన్ కుమార్, ఆయన కుటుంబ సభ్యులు తమ అనుభవాలను ఇతర రైతులతో పంచుకుంటూ ప్రత్యామ్నాయ పంటల సాగుపై చైతన్యం తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బోధన్ ఆర్డీఓ విజయకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, తహసీల్దార్ దత్తాద్రి, పలువురు రైతులు పాల్గొన్నారు.

పోలీసు బృందం ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం

బాల్కొండ, (ప్రజా జ్యోతి) అక్టోబర్ 30 :శ్రీరాంపూర్ గ్రామంలో పోలీస్ పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం బాల్కొండ ఎస్సై యాసిర్ అర్పత్,సిపి సాయి చైతన్య ఆదేశానుసారం పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా శ్రీరాంపురం గ్రామాన్ని ఎంచుకొని పోలీస్ సిబ్బంది మరియు శ్రీరాంపూర్ గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి ప్రజలను కలవడానికి శ్రీరాంపూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లు మరియు ఇతర గ్రామ పెద్దలతో కలిసి గ్రామంలో వీధి వీధికి తిరిగి అవసరమైన సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సమస్యలను సిపి దృష్టికి తీసుకెళ్తానని ఎస్సై యాసీర్ అర్పత్ తెలపడం జరిగింది.

గడ్కోల్ పల్లె నిద్ర లో కార్యక్రమంలో పాల్గొన్న ధర్పల్లి సీఐ రామన్

సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండల గడ్కోల్ గ్రామంలో సైబర్ క్రైమ్ పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ధర్పల్లి సిఐ రామన్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్విచక్ర వాహనాలు దారులు హెల్మెట్ ధరించడం దారిలో సీట్ బెల్ట్ ఉపయోగించడం మైనర్ డ్రైవింగ్ వరంగల్ ఉండడం రోడ్డు దాటేటప్పుడు తీసుకున్న జాగ్రత్తల గురించి మరియు సైబర్ నేరాలు సోషల్ మీడియా వినియోగం ప్రస్తుత కాలంలో పెరుగుతున్న ఆన్లైన్లో మోసాలు ఫేక్ కాల్స్ ఓటిపి మోసాలు, అనుమానాస్పద లింకులు, సోషల్ మీడియా ద్వారా జరిగే వేధింపులు మరియు వ్యక్తిగత సమాచార దుర్వినియోగం గురించి వివరించి ఇంటర్నెట్ అప్రమత్తంగా బాలల భద్రత మరియు రక్షణ బాలలపై వేధింపు అపరిచిత వ్యక్తులకు పట్ల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు వెంటనే తెలియజేయాలని మారకద్రవ్యాల నిర్మూలన గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు వినియోగం వల్ల కలిగే శారీరక మానసిక సామాజిక భావాలను వివరించి విద్యార్థులు ఎలాంటి చెడు అలవాట్లకు లోను కాకుండా తమ భవిష్యత్తు ఉన్నంతం గా తీర్చిదిద్దుకోవాలని సూచించారు అత్యవసర సేవలు మరియు పోలీసుల సహాయం ఏదైనా ప్రమాదం వేధింపులు అనుమానాస్పద కార్యక్రమాలు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు డయల్ 1 1 2 తెలియజేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిరికొండ ఎస్సైరామకృష్ణ సర్పంచ్ లతా శంకర్, ఉపసర్పంచ్ సంపత్ రెడ్డి, కామారెడ్డి సంతోష్, తలారి హేమంత్, కోచర్ గంగారెడ్డి, గడిల శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

ఢిల్లీకి బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు

బాల్కొండ, (ప్రజా జ్యోతి) అక్టోబర్ 30: బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నవంబర్ 1వ తేదీన ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ముత్యాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఢిల్లీకి బయలుదేరారు.దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా బాల్కొండ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివెళ్లారు.పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు నాయకులు,కార్యకర్తలు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు.

బాల్కొండ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్

బాల్కొండ, (ప్రజా జ్యోతి) అక్టోబర్ 30 :బాల్కొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై అర్పత్ విద్యార్థిని, విద్యార్థులకు పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ లోని ఆయుధాలు,లాకప్, వైర్లెస్ విధానం,పోలీసుల పనితీరు మరియు పోలీస్ స్టేషన్ పరిసరాలను పోలీసులు వాడే వాహనాలను విద్యార్థి విద్యార్థులకు ఎస్ఐ అర్ఫత్ వివరించారు.

మహిళా సంఘ భవన నిర్మాణ పనులకు స్లాబ్

మహిళల సాధికారతే లక్ష్యం: సర్పంచ్ సందె రంజిత్

ప్రజాజ్యోతి, ఏర్గట్ల:మండలంలోని నాగేంద్రనగర్ గ్రామంలోని మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దోహదపడేలా నిర్మిస్తున్న మహిళా సంఘ భవన నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. ఇందులో భాగంగా భవనానికి స్లాబ్ వేసే పనులు చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ సందె రంజిత్ మాట్లాడుతూ.. మహిళా సంఘాల కార్యకలాపాలకు అవసరమైన వసతులు కల్పించడంతో పాటు, మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళల ఐక్యతను బలోపేతం చేసి, వారి అభివృద్ధికి అవసరమైన సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. మహిళల అభివృద్ధే గ్రామాభివృద్ధి.. మహిళల ఐక్యతే గ్రామ ప్రగతికి బాట అని సర్పంచ్ సందె రంజిత్ స్పష్టం చేశారు.

స్వల్పకాలిక ఉద్యాన పంటలు ఉపయుక్తం

మెండోరా,(ప్రజా జ్యోతి) అక్టోబర్ 30: ప్రస్తుత ఎల్-నినో పరిస్థితుల్లో తక్కువ నీళ్ల అందుబాటులో ఉన్న రైతులు వరికి బదులుగా స్వల్పకాలిక ఉద్యాన పంటలైనటువంటి కొత్తిమీర, పాలకూర మొదలగు ఆకుకూరలు సాగు చేయాలని కోరారు. బాల్కొండ డివిజనల్ ఉద్యాన అధికారి రుద్ర వినాయక్ వెల్గటూర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ రైతులకు ప్రస్తుత ఎల్ - నినో పరిస్థితుల్లో ఆయిల్ పామ్ మరియు ఇతర ఉద్యాన పంటల సాగు ప్రయోజనం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఇందులో ఆయన మాట్లాడుతూ వరి సాగుకోసం అవసరం అయ్యే నీటిలో పావువంతు నీళ్లతో సాగు అయ్యే ఉద్యాన పంటల సాగు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కావ్య, క్లస్టర్ ఏ.ఇ.వో సచిన్,హెచ్.ఇ.వో సునీల్ సాయిరెడ్డి, గంగారెడ్డి,దేవన్న మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

అమెరికన్ల ఉద్యోగాలు విదేశీయులకు ఇస్తే ఊరుకోం.. కంపెనీలకు వాన్స్ వార్నింగ్

వాషింగ్టన్ విదేశీ కార్మికుల నియామకంలో వీసా మోసాలపై చర్యలు తీసుకుంటామన్న వాన్స్అమెరికన్లను తొలగించి విదేశీయులను నియమించే కంపెనీలను లక్ష్యంగా చేసుకున్నామని వెల్లడితయారీ రంగంలో 670 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చినట్లు ప్రకటనఓడరేవులు, చమురు శుద్ధి కేంద్రాలు, కర్మాగారాల విస్తరణతో స్థానికంగా ఉద్యోగాలు పెరుగుతాయని ఆశాభావంయువతకు ఇళ్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామని వెల్లడిఅమెరికన్ల ఉద్యోగాలను విదేశీ కార్మికులకు కట్టబెట్టే కంపెనీలపై చర్యలు తీసుకుంటామని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్పష్టం చేశారు. వీసా మోసాలకు పాల్పడే సంస్థలు, అమెరికా ఉద్యోగులను తొలగించి వారి స్థానంలో విదేశీ కార్మికులను నియమించే కంపెనీల యాజమాన్యాలే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. టెక్సాస్‌లోని వెదర్‌ఫోర్డ్‌లో ఎన్నికల ప్రచార సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ సార్వభౌమాధికారం అంటే అమెరికా పౌరుల ప్రయోజనాలను కాపాడటమేనని వాన్స్ అన్నారు. అమెరికా ఉద్యోగులను తొలగించి, వారి స్థానంలో విదేశీ కార్మికులను నియమించే సంస్థలపై చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అయితే ఏయే కంపెనీలపై దర్యాప్తు జరుగుతోంది? ఏ వీసా కేటగిరీకి సంబంధించి అక్రమాలు జరిగాయి? అనే వివరాలను ఆయన వెల్లడించలేదు. అమెరికా కార్మికులకు మేలు చేసేలా వాణిజ్య విధానాలను రూపొందిస్తున్నామని వాన్స్ చెప్పారు. దేశంలో కొత్తగా 670 బిలియన్ డాలర్ల తయారీ రంగ పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. ఓడరేవులు, చమురు శుద్ధి కేంద్రాలు, కర్మాగారాల విస్తరణతో స్థానికంగా ఉద్యోగాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధిలో టెక్సాస్ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. యువత సొంత ఇల్లు కొనుగోలు చేయగలిగేలా చర్యలు తీసుకుంటున్నామని వాన్స్ తెలిపారు. వాల్‌స్ట్రీట్ సంస్థలు, విదేశీ పెట్టుబడిదారులు ఇళ్ల కొనుగోళ్లపై చూపే ప్రభావాన్ని తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. టిప్స్ ద్వారా వచ్చే ఆదాయం, అదనపు పని గంటల వేతనాలు, సీనియర్లకు పన్ను ఉపశమనం కల్పించే చర్యలను ప్రస్తావించారు. చిన్నపిల్లలున్న కుటుంబాలకు ప్రయోజనాలు పెంచడంపైనా మాట్లాడారు. యువత సొంత ఇళ్లు కొనుక్కొని, కుటుంబాలను ఏర్పరచుకుని, స్థిరమైన ఉద్యోగాలతో జీవించే పరిస్థితులు రావాలని వాన్స్ ఆకాంక్షించారు. తన చిన్ననాటి అనుభవాలను గుర్తుచేసుకుంటూ.. మందులు కొనాలా? ఆహారం కొనాలా? అని ఆలోచించాల్సిన పరిస్థితులు తన కుటుంబంలో ఉండేవని చెప్పారు. సామాన్య కుటుంబాల జీవన వ్యయాన్ని తగ్గించడం ప్రభుత్వ బాధ్యతగా అభివర్ణించారు. కెన్ పాక్స్‌టన్ అమెరికా సెనేట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వాన్స్ ఈ సభలో పాల్గొన్నారు. ఉద్యోగాలు, సరిహద్దు భద్రత, ఇంధన ఉత్పత్తి, జీవన వ్యయాల తగ్గింపును ప్రస్తావిస్తూ రిపబ్లికన్ అభ్యర్థులకు మద్దతివ్వాలని ఓటర్లను కోరారు.

అమిత్ షా టూర్ వెనుక భారీ వ్యూహం

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయ రంగంలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ అంశం కాంగ్రెస్, బీజేపీల మధ్య రగులుతోంది. ఢిల్లీలోని చారిత్రాత్మక రామ్‌లీలా మైదాన్‌లో నవంబర్ 1న కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీ నినాదంతో నిర్వహించనున్న భారీ ర్యాలీకి సవాల్ విసురుతూ.. మరుసటి రోజే నవంబర్ 2న భాగ్యనగరంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రత్యక్షంగా పాల్గొనేలా లోక్‌తంత్ర బచావో – అరాజకతా హటావో పాదయాత్రను బీజేపీ ఖరారు చేసింది. ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల సవరణ ప్రక్రియను రాజకీయం చేస్తూ, కాంగ్రెస్ ఆడుతున్న నాటకాలను తిప్పికొట్టడమే లక్ష్యంగా చాణక్యుడు స్వయంగా రంగంలోకి దిగుతుండటంతో జాతీయ, రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిలు ఈసీ ప్రక్రియపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారనేది బీజేపీ ప్రధాన ఆరోపణ. మరణించినవారు , శాశ్వతంగా చిరునామాలు మారినవారు ,అడ్రస్‌లో లేనివారు, రెండు చోట్ల నమోదు చేసుకున్న డూప్లికేట్ ఓట్లను సాంకేతిక ఆధారాలతో ఈసీ తొలగిస్తుంటే, దానిని ఓట్ల చోరీ అని కాంగ్రెస్ ప్రచారం చేస్తోందని బీజేపీ నేతలు మండిపడుతున్నారు. చట్టబద్ధమైన సవరణ ప్రక్రియను అరాచకత్వంగా మార్చాలని చూస్తున్న కాంగ్రెస్ వైఖరిని ప్రజల వద్దకే వెళ్లి ఎండగట్టడమే ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశం.ఈ పరిణామం వెనుక బీజేపీ జాతీయ నాయకత్వం సుదీర్ఘ రాజకీయ వ్యూహం దాగి ఉందనేది స్పష్టమవుతోంది. ముఖ్యంగా తెలంగాణను రాబోయే రోజుల్లో కైవసం చేసుకోవాలనే దృఢ సంకల్పంతో ఉన్న అమిత్ షా, ఈ ఓటర్ల జాబితా రచ్చ ను కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పొలిటికల్ అస్త్రంగా మలుచుకోవాలని చూస్తున్నారు. రాహుల్ గాంధీ డిఫెన్స్ లోకి నెట్టిన ప్రతిసారీ ప్రత్యక్షంగా తానే వేదికపైకి వచ్చి కౌంటర్ ఇవ్వడం అమిత్ షా శైలి. హైదరాబాద్ ట్యాంక్ బండ్ పరిసరాల్లో వేలాదిమంది శ్రేణులతో సాగనున్న ఈ పాదయాత్ర ద్వారా సౌత్ ఇండియాలో కాంగ్రెస్ నరేటివ్‌ను పూర్తిగా పటాపంచలు చేయాలని భావిస్తున్నారు.రాష్ట్రంలో నెలకొన్న కరువు, తాగునీటి ఎద్దడి వంటి ప్రజా సమస్యలను పక్కనబెట్టి సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు 'ఢిల్లీ ర్యాలీ' కోసం గాల్లో విహరిస్తున్నారని బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నిజమైన ఓటర్ల పేర్లు ఎక్కడైనా తొలగించి ఉంటే ఆధారాలతో చూపించాలని, సీఎం స్వగ్రామం కొండారెడ్డిపల్లికి రావడానికైనా తాము సిద్ధమని సవాల్ విసిరారు. ఓటర్లకు ఉన్న ఫారమ్–6 హక్కును వివరించకుండా, ఓట్ల పేరుతో కాంగ్రెస్ కేవలం రాబోయే స్థానిక ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తోందని ధ్వజమెత్తారు. మరోవైపు, బిఆర్ఎస్ స్థానంలో కాంగ్రెస్‌కు ఏకైక ప్రత్యామ్నాయంగా తమను తాము నిలబెట్టుకోవడానికి బీజేపీకి ఇది ఒక సువర్ణావకాశంగా మారింది. తెలంగాణలో అధికారం చేజిక్కించుకోవాలంటే కేవలం అసెంబ్లీ స్థానాలే కాకుండా, హైదరాబాద్, రంగారెడ్డి లాంటి అర్బన్ సెంటిమెంట్‌ను తమవైపు తిప్పుకోవడం అత్యంత కీలకం. అందుకే అమిత్ షా నేరుగా వీధుల్లోకి వచ్చి పాదయాత్ర చేయడం ద్వారా కమలం క్యాడర్‌లో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు, తద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపక్ష పాత్రను రీ–ఛార్జ్ చేయబోతున్నారు. ఢిల్లీలో రామ్‌లీలా మైదాన్ ర్యాలీతో కాంగ్రెస్ వేసిన ఎత్తుకు, మరుసటి రోజే హైదరాబాద్ పాదయాత్రతో అమిత్ షా వేస్తున్న పైఎత్తు దేశ రాజకీయాల్లో ప్రధాన ఆకర్షణగా మారింది. ఎన్నికల సమయానికి ఇంకా సమయం ఉన్నప్పటికీ, ఈ ఓటర్ల జాబితా సమరం ద్వారా కాంగ్రెస్–బీజేపీలు తెలంగాణ నేతలను జాతీయ స్థాయి రాజకీయ కురుక్షేత్రంగా మార్చేశాయనడంలో ఎలాంటి సందేహం లేదు.కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నవంబర్ 2న తెలంగాణలో పర్యటనతో రాష్ట్ర రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ పర్యటనను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకత్వం, భారీ ఎత్తున జన సమీకరణ చేసేందుకు సమాయత్తమవుతోంది. అమిత్ షా పర్యటన, పాదయాత్ర ఏర్పాట్లపై బీజేపీ ముషీరాబాద్ సీనియర్ నాయకులు రామచందర్ రావు, బీజేపీ సహ ఇంచార్జి అభయ్ పాటిల్, పార్టీ ప్రధాన కార్యదర్శులు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కార్యక్రమాన్ని ప్రజాక్షేత్రంలో నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించారు.ఈ పర్యటనలో 'ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం.. అరాచకత్వంను అంతంచేద్దాం' అనే ప్రధాన నినాదంతో బీజేపీ భారీ పాదయాత్రను చేపట్టనుంది. కేవలం ఏదో ఒక గ్రౌండ్ లో లేదా వేదికలకే పరిమితం కాకుండా, నేరుగా ప్రజల మధ్య నుంచే పాదయాత్ర సాగాలని కేంద్ర బీజేపీ అగ్ర నాయకత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర నాయకత్వం ఆదేశాలతో బీజేపీ నేతలు నాంపల్లిలోని చారిత్రాత్మక ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, మొజంజాహీ మార్కెట్ పరిసర ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. పాదయాత్ర రూట్ మ్యాప్, రద్దీ నియంత్రణ, వేదిక ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడారు.తెలంగాణలో రాబోయే ఎన్నికలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల దృష్ట్యా అమిత్ షా పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. అధికార పార్టీ వైఫల్యాలను, పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ యాత్ర ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది. కేంద్ర మంత్రి అమిత్ షా స్వయంగా ర్యాలీ చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీజేపీ శ్రేణులు, కార్యకర్తల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ సభ ద్వారా రాష్ట్రంలో తమ బలాన్ని మరోసారి నిరూపించుకోవాలని బీజేపీ నాయకులు యోచిస్తున్నారు.

రాయదుర్గం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో వన్ వే

హైదరాబాద్ : హైదరాబాద్ ఐటీ కారిడార్‌తో పాటు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో నిత్యం వేలాది మంది టెక్కీలను, వాహనదారులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ యంత్రాంగం భారీ కార్యాచరణను సిద్ధం చేసింది. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే రెండు ప్రధాన జంక్షన్లలో త్వరలోనే వన్ వే విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాంతాల్లో సమగ్ర ట్రాఫిక్ అధ్యయనం నిర్వహించిన అధికారులు, వన్ వే విధానం అమలు సాధ్యాసాధ్యాలను పూర్తిస్థాయిలో పరిశీలించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గతంలో కేబీఆర్ పార్క్ వద్ద అమలు చేసిన వన్ వే వల్ల దాదాపు 6 కిలోమీటర్ల మేర అదనపు ప్రయాణం చేయాల్సి రాగా, ఇక్కడ మాత్రం వాహనదారులకు కేవలం 2 కిలోమీటర్ల మేర మాత్రమే అదనపు ప్రయాణ భారం పడనుంది.ఈ కొత్త ట్రాఫిక్ నిబంధనల వల్ల ఐటీ కారిడార్‌లో కనీసం 40 శాతం మేర ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దశలవారీగా చేపట్టనున్న ఈ ప్రణాళికలో భాగంగా.. తొలుత వారం, రెండు వారాల వ్యవధిలోనే రాయదుర్గం జంక్షన్ పరిసరాల్లో వన్ వే విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. ఆ తర్వాత పరిస్థితిని సమీక్షించి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని మరో కీలక జంక్షన్‌లోనూ దీనిని విస్తరిస్తారు. ఈ మార్పుల వల్ల ఉద్యోగులకు, సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు సమీపంలోని కార్పొరేట్ కంపెనీలు, వాణిజ్య సంస్థలు, మాల్స్, విద్యాసంస్థల యాజమాన్యాలకు ముందస్తు సమాచారం అందించి వారిని సమాయత్తం చేస్తున్నారు.మరోవైపు, పీక్ అవర్లలో ప్రయాణ సమయాన్ని భారీగా తగ్గించేందుకు ఆర్టీసీతో చేతులు కలిపిన సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు.. వినూత్నంగా కాంట్రా ఫ్లో ప్రత్యేక బస్సు సర్వీసులను ప్రవేశపెట్టనున్నారు. తీవ్ర రద్దీ ఉండే జేఎన్‌టీయూ, హఫీజ్‌పేట్, రాయదుర్గం జంక్షన్లను గుర్తించి, జేఎన్‌టీయూ నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు అలాగే తిరుగు ప్రయాణంలో ఈ బస్సులను నడపనున్నారు. వన్ వే అమలయ్యే రూట్లలో క్లాక్‌వైజ్ , యాంటీ క్లాక్‌వైజ్ దిశల్లో ఎలాంటి మధ్యంతర హాల్ట్‌లు లేకుండా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చేలా వీటిని డిజైన్ చేశారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఆర్టీసీ దాదాపు 20 నుంచి 30 ప్రత్యేక బస్సులను కేవలం ఐటీ ఉద్యోగుల రాకపోకల కోసమే రంగంలోకి దించనుంది.కేవలం వాహనాల కదలికలే కాకుండా.. ప్రధాన రహదారులపై మనుషులు అడ్డదిడ్డంగా దాటడం వల్ల వాహనాల వేగం మందగించి ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయని అధికారులు గుర్తించారు. ఈ సమస్యకు అడ్డుకట్ట వేసేందుకు సైబరాబాద్ పరిధిలోని పలు కీలక కూడళ్లలో అత్యాధునిక స్కైవాక్‌లను నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. పాదచారులు రోడ్లపైకి రాకుండా పైనుంచే సురక్షితంగా వెళ్లేలా స్కైవాక్‌లను అనుసంధానించడం ద్వారా పాదచారుల భద్రత పెరగడంతో పాటు, రహదారులపై వాహనాల రాకపోకలు నిరంతరాయంగా సాగి నగరవాసులకు ట్రాఫిక్ నరకం నుంచి భారీ ఉపశమనం లభించనుంది.

భారంగా ఇళ్ల నిర్మాణం

హైదరాబాద్ : దేశీయ రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రస్తుతం ధరల మంట తీవ్రంగా వేధిస్తోంది. నిర్మాణ రంగానికి అత్యంత కీలకమైన సిమెంట్, ఇనుము , ఇటుకలు, కంకర , ఇతర ముడిసరుకుల ధరలు విపరీతంగా పెరగడం కొత్త ప్రాజెక్టుల నిర్మాణ వ్యయాన్ని ఆకాశానికి ఎత్తేసింది. దీనికి తోడు రవాణా ఖర్చులు, నిపుణులైన కార్మికుల వేతనాలు పెరగడంతో ప్రాజెక్ట్ వ్యయాలు అంచనాలను మించిపోతున్నాయని రియల్ ఎస్టేట్ డెవలపర్లు , బిల్డర్ల సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కొంతకాలంగా అంతర్జాతీయ పరిణామాలు, ఇంధన ధరల పెరుగుదల ప్రభావంతో స్టీల్ మరియు సిమెంట్ ధరల్లో తీవ్రమైన హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయి. ప్రాజెక్ట్ ప్రారంభంలో అనుకున్న అంచనా వ్యయానికి , ప్రాజెక్ట్ పూర్తయ్యే సమయానికి అవుతున్న వాస్తవ వ్యయానికి మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోందని డెవలపర్లు వాపోతున్నారు. లాభాల మార్జిన్లు దారుణంగా పడిపోవడమే కాకుండా, ఇప్పటికే ప్రారంభించిన ప్రాజెక్టులను అనుకున్న సమయానికి పూర్తి చేయడం బిల్డర్లకు పెద్ద సవాలుగా మారింది. పెరిగిన నిర్మాణ వ్యయాల భారాన్ని మోయలేక డెవలపర్లు అనివార్యంగా ఆ అదనపు భారాన్ని చదరపు అడుగు రేట్ల రూపంలో గృహ కొనుగోలుదారులపైనే వేయాల్సి వస్తోంది. దీనివల్ల హైదరాబాద్ వంటి మహానగరాల్లో సొంతింటి కల నెరవేర్చుకోవాలనుకునే సామాన్య, మధ్యతరగతి వర్గాలకు ఇళ్ల ధరలు మరింత దూరమవుతున్నాయి. ఇప్పటికే రూ. 50 లక్షల లోపు లభించే అందుబాటు ధరల ఇళ్ల ప్రాజెక్టులు తగ్గిపోయి, సగటు ప్లాట్ , ఫ్లాట్ ధర రూ. 1 కోటికి పైగా చేరుకోవడానికి ఈ నిర్మాణ వ్యయాల పెరుగుదలే ప్రధాన కారణం. ఈ సంక్షోభం నుంచి నిర్మాణ రంగాన్ని గట్టెక్కించేందుకు ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని నరెడ్కో , క్రెడాయ్ వంటి రియల్టర్ల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. నిర్మాణ సామాగ్రిపై విధిస్తున్న జీఎస్టీ శ్లాబులను తగ్గించాలని, సిమెంట్ మరియు స్టీల్ ధరల కృత్రిమ పెంపుదలను అరికట్టేందుకు ఒక నియంత్రణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాయి. ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం తగ్గితేనే గృహ కొనుగోలుదారులకు ఉపశమనం లభించడంతో పాటు రియల్ ఎస్టేట్ మార్కెట్ స్థిరమైన వృద్ధి సాధిస్తుందని బిల్డర్లు పేర్కొంటున్నారు.

నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టివేత

హైదరాబాద్ మలక్‌పేట్లో నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ రవాణాపై పోలీసులు తనిఖీలునిర్వహించారు. మూసారాంబాగ్ రోడ్డులోని మోర్ సూపర్ మార్కెట్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టుబడింది. ఆటోలో అక్రమంగా పొగాకు ఉత్పత్తులను తరలిస్తుండగా ఎస్‌ఐ తేజ్య నాయక్ బృందం గుర్తించింది. ఆటో డ్రైవర్ను విచారించగా సిరిపురం కాలనీలోని గోదాములో భారీ నిల్వలుబయటపడ్డాయి. పోలీసులు గోదామును తనిఖీ చేసి నిషేధిత పొగాకు ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. వ్యాపారి మధుసూదన్ (61), ఆటో డ్రైవర్ ధూప సుధాకర్ను అదుపులోకి తీసుకున్నారు. గుడిమల్కాపూర్, కిషన్బాగ్ ప్రాంతాల నుంచి పొగాకు ఉత్పత్తులు తీసుకొచ్చి మలక్పేట్ పరిసర ప్రాంతాల్లోని పాన్ షాపులకు సరఫరా చేస్తున్నట్లు విచారణలో వెల్లడి అయింది. నిషేధిత పొగాకు ఉత్పత్తులతో పాటు రవాణాకు ఉపయోగించిన ఆటోను సీజ్ చేసారు.

మచిలీపట్నంలో వర్ష బీభత్సం.. రెండు రోజులైనా తగ్గని నీరు

జలమయమైన రహదారులు.. ప్రజలకు తప్పని ఇక్కట్టు

మచిలీపట్నం అర్నబ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు మచిలీపట్నం నగరం జలమయమైంది. ఎటు చూసినా రోడ్లపై వర్షపు నీరు ప్రవహిస్తుండటంతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం కురిసి రెండు రోజులు గడుస్తున్నప్పటికీ రహదారులపై నీరు ఏమాత్రం తగ్గకపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.నగరంలోని పలు ప్రాంతాల్లో రహదారులు వర్షపు నీటితో నిండిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. రోడ్లపై నిలిచిపోయిన నీరు డ్రైనేజీలను తలపిస్తుండటంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు, పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు.వర్షపు నీరు సకాలంలో బయటకు వెళ్లకపోవడంతో నగరంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటి నిల్వలను తొలగించి, రహదారులపై సాధారణ పరిస్థితులు నెలకొనేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలు ఒకవైపు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుండగా, మరోవైపు రెండు రోజులైనా రోడ్లపై నీరు తగ్గకపోవడం నగర ప్రజలకు మరింత భారంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి వర్షపు నీటిని తొలగించే చర్యలను వేగవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కూరలో బల్లి

హైదరాబాద్ జేఎన్‌టీయూ మంజీర హాస్టల్‌లో విద్యార్థులకు వడ్డించిన భోజనంలో బల్లి కనిపించడం కలకలం రేపింది. గురువారం రాత్రి డిన్నర్ చేసేందుకు వెళ్లిన విద్యార్థులకు వడ్డించిన కూరలో బల్లి కనిపించడంతో వారు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. వెంటనే కూరలో ఉన్న బల్లిని సెల్‌ఫోన్లలో వీడియోలు తీసి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆహారంలో బల్లి రావడంపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్‌లో భోజన నాణ్యతను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం ఆడవద్దని డిమాండ్ చేశారు. హాస్టల్‌లో పరిశుభ్రత పాటించడంతో పాటు నాణ్యమైన ఆహారం అందించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

అతిగా ఫోన్ మాట్లాడుతోందని బిడ్డను గొంతుపిసికి చంపిన తల్లి

షాద్‌నగర్

బిడ్డ అతిగా ఫోన్ మాట్లాడుతోందని, తాను చెప్పిన మాట వినడం లేదని ఓ తల్లి ఆమెను దారుణంగా గొంతుపిసికి చంపేసింది. ఈ ఘటన షాద్‌నగర్ ఏరియాలోగల కొత్తూరు మున్సిపాలిటీలో చోటుచేసుకుంది. షాద్‌నగర్ డీసీపీ శిరీష వెల్లడించిన వివరాల ప్రకారం.. మున్సిపాలిటీలోని హనుమాన్ కాలనీలో నివాసం ఉండే ఆటోడ్రైవర్ ముయ్యడి రాజు, విజయలక్ష్మి దంపతులకు ముగ్గురు కుమార్తెలు. పెద్ద కుమార్తె సువర్చల (14) స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. ముయ్యడి రాజు భార్య కల్లుకు బానిసైంది. ఈ క్రమంలో కల్లు తాగవద్దన్న కుమార్తె సువర్చలతో నిత్యం గొడవ పడేది. ఈ నెల 27న సాయంత్రం మరోమారు వీరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో ఆగ్రహంతో ఊగిపోయిన తల్లి కుమార్తెను గొంతుపిసికి చంపేసింది. అనంతరం ఈ హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు బాలిక మెడకు చీర చుట్టింది. తర్వాత భర్తకు ఫోన్ చేసి రప్పించింది. బాలికను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇటీవలే బాలిక పుష్పవతి కావడంతో కడుపునొప్పి భరించలేక బలవన్మరణానికి పాల్పడి ఉంటుందని తండ్రి రాజు భావించాడు. అయితే రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులకు బాలిక కడుపునొప్పితో కాదు, ఊపిరాడక చనిపోయిందని పోస్టుమార్టం రిపోర్టులో తెలిసింది. దాంతో వారు తల్లిని అనుమానించి తమదైన శైలిలో ప్రశ్నించారు. దాంతో నిందితురాలు నేరం అంగీకరించింది. ఫోన్ అతిగా మాట్లాడుతోందని, చెప్పిన మాట వినట్లేదని, అందుకే చంపేశానని చెప్పింది

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..

ఏపీకి మళ్లీ వర్ష గండం

అర్నబ్ తుపాను ప్రభావం నుంచి ఏపీ ఇంకా కోలుకోకముందే బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడింది. దక్షిణ అండమాన్ సముద్రం పరిసరాల్లో ఏర్పడిన ఈ వాతావరణ వ్యవస్థ రానున్న రోజుల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.దీని ప్రభావంతో నవంబర్ 2, 3 తేదీల్లో విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి జిల్లాలు, ఏలూరు, కృష్ణా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.తీర ప్రాంతాల్లో గంటకు 45?55 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే సూచనలు ఉన్నాయి. సముద్రంలో అలజడి ఉండే అవకాశం నేపథ్యంలో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి.ఇప్పటికే అర్నబ్ తుపాను కారణంగా పంటలు దెబ్బతిని రైతులు ఆందోళనలో ఉన్నారు. ఈ పరిస్థితుల్లో మరో అల్పపీడనం ఏర్పడటంతో కోస్తా జిల్లాల ప్రజల్లో ఆందోళన మొదలైంది.వాతావరణ శాఖ తాజా హెచ్చరికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండండి.



రెండు భాగాలుగా విజయ్ దేవరకొండ 'రౌడీ జనార్దన'..

తొలిసారి విజయ్‌తో కీర్తి సురేష్ జోడీ

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇటీవల 'రణబాలి'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆయన.. ప్రస్తుతం 'రౌడీ జనార్దన' అనే మాస్ రూరల్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నారు. 'రాజా వారు రాణి గారు' చిత్రంతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న రవికిరణ్ కోలా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై అభిమానుల్లో మంచి అంచనాలు ఏర్పడగా.. తాజాగా సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. 'రౌడీ జనార్దన' సినిమాను రెండు భాగాలుగా విడుదల చేయాలని మేకర్స్ ఆలోచిస్తున్నారనే ప్రచారం మొదలైంది. కథా పరిధి, సినిమాలోని అంశాల నేపథ్యంలో రెండు భాగాలుగా తీసుకొస్తే బాగుంటుందనే అభిప్రాయంతో చిత్ర బృందం ఉన్నట్లు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. అయితే ఈ వార్తలపై నిర్మాతలు లేదా దర్శకుడు ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. సినిమా రెండు భాగాలుగా తెరకెక్కుతుందా? లేక ఒకే భాగంగా ప్రేక్షకుల ముందుకు వస్తుందా? అనేది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఇటీవల టాలీవుడ్‌లో రెండు భాగాలుగా సినిమాలను విడుదల చేసే విధానం పెరిగింది. కథకు విస్తృతమైన పరిధి ఉన్నప్పుడు, పాత్రలు మరియు కథాంశాలను మరింత వివరంగా చూపించడానికి దర్శకులు ఈ పద్ధతిని ఎంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో విజయ్ దేవరకొండ సినిమా కూడా రెండు భాగాలుగా వస్తుందనే ప్రచారం ఆసక్తిని పెంచుతోంది. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ సరసన జాతీయ అవార్డు గ్రహీత కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. వీరిద్దరూ కలిసి నటిస్తున్న తొలి సినిమా ఇదే కావడంతో ఈ జోడీపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. కీర్తి సురేష్‌కు కథలో ఎలాంటి పాత్ర ఇచ్చారు? విజయ్‌తో ఆమె కెమిస్ట్రీ ఎలా ఉండబోతోంది? అనే విషయాలు అభిమానుల్లో చర్చనీయాంశంగా మారాయి. 'రౌడీ జనార్దన'ను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత దిల్ రాజు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. క్రిస్టో జేవియర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే మాస్ యాక్షన్ కథగా ఈ సినిమా రూపొందుతోంది. విజయ్ దేవరకొండ మాస్ ఇమేజ్‌కు తగిన కథ, రవికిరణ్ కోలా దర్శకత్వం, కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటించడం ఈ ప్రాజెక్టుపై అంచనాలను పెంచుతున్నాయి.

గోల్డెన్ గ్లామర్‌లో జాన్వీ కపూర్..

కుర్రాళ్లను కట్టిపడేస్తున్న ఫొటోలు

'ఛావా' దర్శకుడి కొత్త సినిమా..

శ్రద్ధా కపూర్ 'ఈతా' ట్రైలర్ విడుదల!

బాలీవుడ్‌లో సంచలన విజయం సాధించిన 'ఛావా' చిత్రానికి దర్శకత్వం వహించిన టాలెంటెడ్ డైరెక్టర్ లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కిస్తున్న తాజా చిత్రం 'ఈతా' ప్రముఖ నటి శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. మహారాష్ట్ర సాంస్కృతిక జానపద కళాకారిణి, లావణీ లెజెండ్ వితాబాయి నారాయణ్‌గావ్‌కర్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ బయోపిక్ రూపొందుతోంది. ఈ చిత్రంలో శ్రద్ధా కపూర్ వితాబాయి పాత్రలో పరకాయ ప్రవేశం చేసి కనిపించనున్నారు. ఆమె కెరీర్‌లో ఇదొక మైలురాయిగా నిలిచే పాత్ర అని ట్రైలర్ చూస్తే స్పష్టమవుతోంది. మహారాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే లావణీ నృత్య రూపం మరియు ఒక సాధారణ మహిళా కళాకారిణి అసాధారణ విజయాలు సాధించే ప్రయాణాన్ని ట్రైలర్‌లో అత్యద్భుతంగా హైలైట్ చేశారు. ప్రముఖ నిర్మాత దినేష్ విజాన్ మాడాక్ ఫిలింస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో టాలెంటెడ్ యాక్టర్ రణ్‌దీప్ హూడా కూడా ఒక కీలకమైన పాత్రలో నటిస్తూ సినిమాపై అంచనాలను మరింత పెంచేశారు. ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 4న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967